RNI Reg-No. 69176/96

నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 202 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: మంగళవారం 24-02-2026 పేజీలు : 12 వెల: 1-00

హైదరాబాద్ జంట జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. జలాశయాల్లో మిగతా 2లో..

రాహుల్‌ను ప్రధాని చేసేందుకు సిద్ధంకండి

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సిఎం భట్టి

వికారాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు మిగతా 2లో..

అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు

టీవీకే చీఫ్ విజయ్

చెన్నై, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న మిగతా 2లో..

మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా మిగతా 2లో..

సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత

కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం సుగమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్, కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి మిగతా 2లో..

వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన మిగతా 2లో..

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం... హైదరాబాద్‌లో పలుచోట్ల మోస్తరు వర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో భాగ్యనగరంలో పలుచోట్ల వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు భానుడు తన ప్రతాపం చూపినప్పటికీ, మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మబ్బుపట్టి చల్లని గాలులు వీచడంతో నగరంలో ఆహ్లాదకరమైన పరిస్థితులు నెలకొన్నాయి. చాలా రోజుల తర్వాత కురిసిన చిరు జల్లులు భాగ్యనగరాన్ని మురిపించాయి.ఇప్పుడిప్పుడే ఎండలు ముదురుతున్న తరుణంలో హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు పలకరించాడు. నగరంలో ఆకాశం మేఘావృతం కాగా.. ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, కాచిగూడ సహా పలుచోట్ల చిరు జల్లులు కురుస్తున్నాయి. మరోవైపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. నైరుతి బంగాళాఖాతంలో మిగతా 2లో..

గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు లీగల్ సమస్యలు

ప్రాజెక్ట్ ఆలస్యానికి అదే కారణం: సచివాలయంలో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, పొన్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అనేక కారణాలు, లీగల్ సమస్యల వల్ల గౌరవెల్లి ప్రాజెక్టు..ఆలస్యం అవుతుందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.. సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేసేలా సమీక్షా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు కోసం తమ మీద ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్‌లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలో చర్చించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు భూసేకరణ, పనుల వేగవంతంపై ఎలా ముందుకు వెళ్లాలో చర్చించామన్నారు. భూసేకరణ విషయంలో హామీ ఇచ్చామని తెలిపారు. సంబంధిత నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు సుప్రీంకోర్టులో ఈ ప్రాజెక్టు కేసు విచారణ ఉందని ప్రస్తావించారు. సర్వోన్నత న్యాయస్థానంలో ఎన్వీరాన్‌మెంట్ కేసు గెలుస్తామనే విశ్వాసం తమకుందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలుగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ టీజి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

23నుంచి ఎప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం

మే 12న తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల పక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో

మొదటి పేజీ తరువాయిలు

మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్..

అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు

ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడానికి కఠిన చర్యలు తీసుకుంటానని విజయ్ అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి విద్యార్థులు లక్షల రూపాయలు వెచ్చించే అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే శిక్షణనిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు పరిశుభ్రమైన, సురక్షితమైన బాత్రూంలను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలోనే సురక్షితమైన రాష్ట్రంగా తమిళనాడును మారుస్తానని ప్రతిజ్ఞ చేశారు.

హైదరాబాద్ జంట జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ

మురుగు, పరిశ్రమల వ్యర్థాలు చేరి.. నీళ్లు కలుషితమవుతున్నాయంటూ వార్తాపత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. తాగునీటి జలాశయాల్లో వ్యర్థాలు చేరడంపై ఉన్నత న్యాయస్థానం జలమండలిని ప్రశ్నించింది. జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీని ప్రతివాదులుగా చేర్చింది. జంట జలాశయాల నిర్వహణపై 4 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింబించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, రుత్విక్కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

ఏర్పడిన ద్రోణి ప్రభావం వల్లే వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా అబిడ్స్, బషీర్ బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అలాగే మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాల్లోనూ వాన పడింది. ఎల్బీ నగర్, మలక్ పేట్, సరూర్ నగర్, చార్మినార్, బీఎన్ రెడ్డి, ఉప్పల్, నాగోల్, అంబర్ పేట్, వనస్థలిపురం, హయత్ నగర్ వంటి ప్రాంతాల్లో ఈదురు గాలులు బలంగా వీచాయి. వికారాబాద్ ప్రాంతంలో వీస్తున్న భారీ ఈదురు గాలులు ప్రస్తుతం హైదరాబాద్ దిశగా వేగంగా కదులుతున్నాయి. ఈ ప్రభావంతో సాయంత్రం 6 గంటల తర్వాత గచ్చిబౌలి, రాజేంద్ర నగర్, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో బలమైన గాలులతో కూడిన చిరు జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. నగరంలో వాతావరణం చల్లబడితే, జిల్లాల్లో మాత్రం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన (రాళ్ల వర్షం) కురిసింది. భారీ గాలుల కారణంగా షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయాయి. కొన్ని రేకుల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్

ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ÷ఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ ద్వారా విద్యుత్ సేవలు

సేవలను సులభంగా చేయాలన్న లక్ష్యం

టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి, సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు వాట్సాప్ చాట్‌బాట్ చెక్ పెడుతుందన్నారు సీఎండీ. విద్యుత్ సరఫరాలో ఫిర్యాదుల నమోదుతో పాటు బిల్లు జారీచేయకపోయినా, ఆన్‌లైన్ బిల్లు చెల్లించాక ఆ సమాచారం అప్డేట్ కాకపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏవైనా సమస్యలు తలెత్తినా, విద్యుత్ లైన్లకు చెట్లకొమ్మలు తగిలినా, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా.. ఇలా పలురకాల ఫిర్యాదులను వాట్సాప్ చాట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

హౌజింగ్ బోర్డు భూములకు రెక్కలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న హౌసింగ్ బోర్డు భూములు అధిక ధరలు పలికాయి. గచ్చిబౌలి, భోరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని మొత్తం 14 స్థలాలను బహిరంగ వేలం వేశారు. వీటిలో గచ్చిబౌలిలోని భూమి చదరపు గజం రూ.1.76 లక్షలు, కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో చదరపు గజం రూ.1.64 లక్షలు పలికింది. బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.34.27 కోట్ల ఆదాయం సమకూరింది. కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ వేలంలో 50 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

జంటజలాశయాల్లో కాలుష్యంపై విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. జలాశయాల్లో మురుగు, పరిశ్రమల వ్యర్థాలు చేరి.. నీళ్లు కలుషితమవుతున్నాయంటూ వార్తాపత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. తాగునీటి జలాశయాల్లో వ్యర్థాలు చేరడంపై ఉన్నత న్యాయస్థానం జలమండలిని ప్రశ్నించింది. జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీని ప్రతివాదులుగా చేర్చింది. జంట జలాశయాల నిర్వహణపై 4 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు: కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు.

అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

సరోగసి అక్రమాలపై విచారణ

ఇడి కస్టడీకి డాక్టర్ నమ్రత... కోర్టు ఆదేశాలతో విచారణకు సిద్ధం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): సృష్టి సరోగసీ అక్రమాల కేసులో అరెస్టైన డాక్టర్ నమ్రతపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తులో మరింత వేగం పెరిగింది. ఈ కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం రెండు రోజుల పాటు ఈడీ కస్టడీలో విచారణ జరగనుంది. ఈ కేసు సరోగసీ పేరుతో అక్రమాలు, హవాలా, మనీలాండరింగ్ ఆరోపణలతో సంబంధం ఉండటంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. డాక్టర్ నమ్రతను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోర్టును కోరింది. అయితే కేసు వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. రెండు రోజుల పాటు మాత్రమే కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను తమ కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో కేసుకు సంబంధించిన కీలక అంశాలను వెలికితీసే ప్రయత్నం చేయనున్నారు. డాక్టర్ నమ్రతపై సరోగసీ సేవల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. చట్టబద్ధమైన విధానాలను పాటించకుండా, అక్రమంగా సరోగసీ వ్యవస్థను ఉపయోగించి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

ఈ కేసులో ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో ముఖ్యంగా హవాలా, మనీలాండరింగ్ అంశాలపై ఈడీ అధికారులు దృష్టి సారించారు. డాక్టర్ నమ్రత భారీ మొత్తంలో డబ్బు సేకరించి, హవాలా మార్గం ద్వారా విదేశాలకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో డబ్బు లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై ఈడీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టనున్నారు. ఈడీ కస్టడీ విచారణలో.. అక్రమంగా సేకరించిన డబ్బు తరలింపు మార్గాలు, ఇందులో పాల్గొన్న ఇతర వ్యక్తులు, విదేశీ సంబంధాలు వంటి అంశాలపై కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నారా అన్న దానిపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అనాథ యువతకు ఉద్యోగాల కల్పన... విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ

జిఎంఆర్,ఫిక్కీ సంస్థలతో ఒప్పందం: ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్(ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాండ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండస్ట్రీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.

IN THE COURT OF THE HON'BLE XII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT:SECUNDERABAD.
I.A.No. 802 OF 2022
IN
O.S.No. 127 OF 2000

Between:
1.Linga Hari Kumar
2. Smt. L. Renuka ...Petitioners/ Plaintiffs
AND
Linga Vishwamber & Other ...Respondents/ Defendants
To,
1. M/s. Shiva Shanker Iron Works, Iron and Steel Merchants, In Premises No. 5-5-89/24 &25, Sara Iron Market, Ranigunj, Secunderabad. ...Respondent No. 4
2. Vijaya Stree Re-rolling Mills, Natioan Highway No.7, Thimapur Village, Kotur Mandal, Mahbubnagar, Rep. by its MD Vishwamber, ...Respondent No. 5
3. Uppala Nageshwari, W/o. Harinath, Aged: Major, H.No. 22-8-50, Purani Haveli, Hyderabad. ...Respondent No. 8
4. Lokula Padmavathi, W/o. Satyanarayana, H.No. 1-3-131, Rajamuduliar street, Kalasiguda, Secunderabad.
... Respondent No. 9

NOTICE

Please take notice that the Petitioners/Plaintiffs filed the Petition U/o 9 Rule 9 R/W 151 CPC to set aside the dismissal order dated 10.06.2022 and to restore the O.S.No. 127 of 2000. The above Petition is posted to **02.03.2026** for your appearance. Failing which the Hon'ble Court will pass order against you.

(BY ORDER OF THE HON'BLE COURT)
P. RAMCHANDER, Advocate,
COUNSEL FOR PETITIONER/PLAINTIFFS
F.No.B, Ist Floor, Chiranjeevi Apts., Block-1, West Marredpally, Secunderabad-500026. Cell: 92465 37118

Truhome FINANCE

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

డిమాండ్ నోటీస్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్డ్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051, వెబ్‌సైట్ : www.truhomefinance.in

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) నుండి పొందిన రుణ సౌకర్యాల అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో ఈ క్రింది రుణగ్రహీతలు విఫలం అయ్యారని మరియు పేర్కొన్న రుణ ఖాతాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం)లోని సెక్షన్13(2) కింద వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, వారు పేర్కొన్న చివరి చిరునామాకు పంపడమైనది, డిమాండ్ నోటీసుతో పాటు, వారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా కూడా తెలియజేయచున్నాము. రుణగ్రహీతలు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసుల వివరాలు మరియు అక్కడ క్లెయిమ్ చేయబడిన మొత్తం కింద ఇవ్వబడ్డాయి.

రుణ గ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	సెక్యూర్డ్ ఆస్తుల యొక్క చిరునామా	డిమాండ్ నోటీస్ తేది & బాకీ ఉన్న సొమ్ము రూ.
శ్రీ. శ్రీ. వెంకటేశ్వర్లు బ్రహ్మండపల్లి, S/o బి.రామబ్రహ్మం శ్రీమతి జయశ్రీ బ్రహ్మమండ్లపల్లి, W/o బి.వెంకటేశ్వర్లు హెచ్ నెం 1-7-249/101/4/3/1 బాలాజీ నగర్ సూర్యాపేట నల్గొండ సూర్యాపేట నల్గొండ తెలంగాణ - 508213 రుణం మొత్తం - రూ. 1360000/- & రూ.1580000/- ఎన్‌పిఎ తేదీ - 05-ఫిబ్రవరి-2025 లోన్ ఖాతా నెం. SBTHHYDE0000776/1 & SLPHHYDE0000802/2	గ్రౌండ్ & మొదటి అంతస్తుతో కూడిన ఆర్‌సిసి ఇల్లు, 245 చదరపు గజాలు లేదా 204.78 చదరపు మీటర్లకు సమానమైన విస్తీర్ణంలో సర్వే నెం.328 మాధవరంలో ఉంది, సూర్యాపేట మునిసిపాలిటీ ఏరియా పరిమితులు, సూర్యాపేట టౌన్, నల్గొండ జిల్లా, సూర్యపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి

నేటి మనదేశం సంపాదకీయం

మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి!

మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం... మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి.. అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

వాషింగ్టన్, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ పక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

జిల్లాలా జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

మాజీమంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్‌ల భేటీ... బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా

ఆదిలాబాద్,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలావుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్ పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణకు రాగా కోర్టు పరిశీలించింది.కౌంటర్ పిటిషన్ పై గడువు కావాలని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయిదా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది . గత వారం రోజులకు పైగా సుమన్ మంచిర్యాల జిల్లా జైలులో ఉన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్ నిర్వహించాయి .

కనీస వేతనలు 26వేలకు పెంచాలి

చీపురుపల్లిలోలో అంగన్‌వాడీల ఆందోళన

చీపురుపల్లి,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): తమ సమస్యలను పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోమవారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అంబాల గౌరి నాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు టీ మాలతి, నాగమణి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తుందని వారు అన్నారు. ఫిబ్రవరి నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మిగిలిన మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లను క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలని వారు కోరారు. గ్రాట్యూటీ అమలకు గ్లడైన్స్ రూపొందించి వేతనముతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్ మరియు రూరల్ అనే తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లు నిర్దిష్టమైన గ్లడైన్స్ రూపొందించి అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వాడు ప్రభుత్వాన్ని కోరారు. మే నెల అంతా వేసవి సెలవుల జీవో ప్రకటించాలని కోరారు. వీటితోపాటు లబ్దిదారులకు బియ్యం ఆయిల్ కందిపప్పు లకు సంబంధించి క్వాంటిటీ పెంచాలని మెనూ చార్జీలు పెంచడంతోపాటు ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రీస్కూల్ బలోపేతం చేయాలని ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందన పథకాన్ని అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లో ఉండాలని జీవో ఇవ్వాలని వర్కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించుకుంటే తాము ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల

డిఎస్సీ కూడా అందులోనే ఉంటుంది... ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్ సమాధానం

అమరావతి ,ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఈ జాబ్ క్యాలెండర్‌లోనే డీఎస్సీ(ఆ÷ూఅ) పోస్టులను కూడా చేర్చనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇది ఉపాధ్యాయ వృత్తిని ఆశించే వేలాది మంది అభ్యర్థులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరుపై ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ పలు అంశాలను ప్రస్తావించారు. ఏపీలో కేజీబీవీ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ కూడా అందిస్తున్నారని, ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయాలని, రెగ్యులర్ ప్రిన్సిపాళ్లను నియమించాలని కోరారు. దీనికి మంత్రి నారా లోకేశ్ సమాధానమిస్తూ.. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో కేజీబీవీలకు ఎక్కువ డిమాండ్ ఉందని, అడ్మిషన్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొందని తెలిపారు. జీతాల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, కేంద్రం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యలో ఇంజనీరింగ్‌తో పాటు పాలిటెక్నిక్, ఐటీఐల ప్రాధాన్యాన్ని మంత్రి వివరించారు. ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్న పారిశ్రామిక ఎకో సిస్టమ్‌కు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరమ్మతులను 'క్లస్టర్ బేస్డ్ అప్రోచ్' ద్వారా వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

జాతరలో అమానుష ఘటన

చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు

హైదరాబాద్,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): కుమ్మేరా జాతరలో అమానుష ఘటనపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిజీపీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలోకి వెళ్లి డిజీపీ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అగ్రకులానికి చెందిన నాయకుడు రజక కులానికి చెందిన రెండు నెలల పసికందును తన్ని చంపిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు వెలికితీయాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్ గౌడ్, ఉపేందర్ చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్, నేతలు స్వామి యాదవ్ ,రాజు తదితరులున్నారు.

తిరుమలలో నాకాబంది

విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు... ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు

తిరుమల,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): తిరుమలలో యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బిడి టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేపట్టబడింది. ప్రతి విభాగం వారు తమ తమ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని స్పష్టం చేశారు. స్థానిక నివాసులు ఈ నాఖాబందీ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకారం అందించగా, తిరుమలలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో ఈ తనిఖీలు చేపట్టారు.

కలుషిత ఆహారం పెట్టారంటూ విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితితులు రోజురోజుకు దిగజారుతున్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై దవాఖానల పాలవుతున్నారు. ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడురు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.

వారానికి ఒకసారి 'ఉపవాసం' చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు మీకు తెలుసా?

శరీరంలో జీవక్రియను పునరుద్ధరించడానికి ఉపవాసం ఉత్తమ మార్గం. నీటి ఉపవాసం శరీరాన్ని శుభ్రపరచడానికి, బరువును తగ్గించడానికి మరియు రక్తపోటును తగ్గించడానికి సహాయపడుతుంది. కానీ ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలకు ప్రతికూలతలు ఉన్నాయి.

మీ కోసం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆ ఉపవాసం ఎలా చేయాలి, ఎవరు ఉపవాసం ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు మరియు చాలా రోజుల తరువాత తలెత్తే సమస్యల గురించి వివరంగా చూడండి.

నీటి ఉపవాసం అంటే ఏమిటి?

నీటి ఉపవాసం ఒక రకమైన ఉపవాసం. ఈ ఉపవాసం సమయంలో మీరు నీరు మాత్రమే తాగాలి. ఈ ఉపవాసం 24 నుండి 72 గంటలు చేయవచ్చు. ఒకరు నీటితో ఉపవాసం ఉండాలనుకుంటే, దాని గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ కోసం పూర్తి వివరణ క్రింద ఉంది.

నీటితో ఉపవాసం– ప్రయోజనాలు:

రక్తపోటును తగ్గిస్తుంది

జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల చాలా మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. రక్తపోటును తగ్గించడానికి నీటి ఉపవాసం గొప్ప మార్గం. రక్తపోటు సమస్య తీవ్రస్థాయిలో ఉన్న 68 మంది వైద్యుల సిఫారసు మేరకు ఉపవాసం చేయించుకున్నారని, రక్తపోటు 82% తగ్గుతుందని అమెరికన్ పరిశోధకులు కనుగొన్నారు. మరో అధ్యయనంలో రక్తపోటు ఉన్న 174 మంది ఉన్నారు. ఈ అధ్యయనంలో, 90% మంది రక్తపోటు కోసం సూచించిన మాత్రలను విజయవంతంగా వదులుకున్నారు. ఆ స్థాయిలో వారి రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యం వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉండటం వల్ల తినే కేలరీలు తగ్గుతాయి. ఫలితంగా, శరీర బరువు తగ్గుతుంది. ఇది వివిధ రకాల గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. తరచుగా ఉపవాసం మీకు బరువు తగ్గడానికి మరియు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి సహాయపడుతుంది, లెప్టిన్ మరియు ఇన్సులిన్ వంటి వృద్ధి కారకాల స్థాయిలను తగ్గిస్తుందని పరిశోధకులు అంటున్నారు.

ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది

అనారోగ్యకరమైన జీవనశైలి మరియు చెడు అలవాట్ల కారణంగా, రియాక్టివ్ ఆక్సిజన్ జాతులు (ఆర్ఒఎస్) స్తబ్దంగా మారతాయి మరియు శరీర కణాలు, డిఎన్ఎ, ప్రోటీన్లు మరియు కణాల ఆకారాన్ని ప్రభావితం చేస్తాయి. ఒక వ్యక్తి శరీరం అతిగా స్పందిస్తే, అది యాంటీఆక్సిడెంట్ ఒత్తిడి మరియు మంటను పెంచుతుంది. నీరు మాత్రమే తీసుకుని ఉపవాసం ఉంటే, రియాక్టివ్ ఆక్సిజన్ జాతులు పూర్తిగా తొలగించబడతాయి.

శరీరాన్ని శుభ్రపరుస్తుంది

సాధారణంగా శరీరం తనను తాను శుభ్రపరుస్తుంది. శరీరం అలా చేయలేకపోయినప్పుడు, శరీరం టాక్సిన్స్ మొత్తాన్ని పెంచుతుంది, ఇది క్యాన్సర్ వంటి పెద్ద వ్యాధులకు దారితీస్తుంది. వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉండటం ద్వారా, శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా నిరోధించడం ద్వారా మీ శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవచ్చు.

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది

ఉపవాసం నీరు శరీరం యొక్క రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. శరీరంలోని అదనపు విషాన్ని బయటకు తీయడానికి నీరు సహాయపడుతుంది. అందువలన కణాలు అంతరాయం లేకుండా సాధారణంగా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఫలితంగా, రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేయడం ప్రారంభిస్తుంది.

ఇన్సులిన్ మరియు లెప్టిన్ సున్నితత్వాన్ని మెరుగుపరుస్తుంది

రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే మరియు ఆకలిని ప్రేరేపించే హార్మోన్లు ఇన్సులిన్ మరియు లెప్టిన్. ఉపవాసం శరీరం యొక్క ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుంది, మధుమేహం మరియు ఊబకాయం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. లెప్టిన్ ఆకలికి కారణమయ్యే హార్మోన్. లెప్టిన్ సున్నితత్వం మెరుగుపడినప్పుడు, అధికంగా తినడం నిరోధించబడుతుంది మరియు ఊబకాయం నివారించవచ్చు.

దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది

ఉపవాసం దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. క్యాన్సర్, డయాబెటిస్ మరియు గుండె జబ్బులతో పాటు, ఉపవాసం దీర్ఘకాలిక మంట మరియు రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను కూడా నివారించవచ్చు మరియు జ్ఞాపకశక్తి కోల్పోవడం మరియు ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది.

ఎన్ని రోజులు వాటర్ ఫాస్టింగ్ చేయవచ్చు?

వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉండటం మంచిది. అందువల్ల మీరు నీటి ఉపవాసం యొక్క పూర్తి ప్రయోజనాన్ని పొందవచ్చు.

ఉపవాసానికి ముందు, మీ వైద్యుడిని సంప్రదించి అతని అనుమతి

జుట్టు పెరుగుదలను పెంచాలనుకుంటున్నారా? నిమ్మకాయను వాడండి

ఆరోగ్యకరమైన, పొడవాటి జుట్టును ఎవరు కోరుకోరు? ప్రస్తుతం ప్రజలు తమ జుట్టు ఆరోగ్యం మరియు అందంగా మెరుగుపర్చడానికి ఎక్కువ డబ్బు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. దీని ప్రకారం, జుట్టు పెరుగుదలను పెంచడానికి సీరం, నూనెలు మరియు షాంపూలు వంటి జుట్టు సంరక్షణ ఉత్పత్తులను చాలా దుకాణాల్లో విక్రయిస్తారు. అవి ఎంత ఖరీదైనప్పటికీ, ప్రజలు డబ్బు గురించి చింతించకుండా వాటిని కొనుగోలు చేస్తారు. కానీ మన ఇంట్లో అద్భుతమైన ఉత్పత్తిని ఉపయోగించకుండా జుట్టు సంరక్షణ ఉత్పత్తుల కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా, జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. జుట్టు అభివృద్ధికి ఎలాంటి పదార్థం సహాయపడుతుందని మీరు అడగవచ్చు. ఇది నిమ్మరసం తప్ప మరేమీ కాదు.

అత్యంత ప్రాచుర్యం పొందిన సిట్రస్ పండ్లలో ఒకటి నిమ్మకాయ, నిమ్మకాయలోని విటమిన్ సి మీ జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు చుండ్రు మరియు అదనపు ఆయిల్ గ్లూ వంటి జుట్టు సమస్యలకు మంచి నివారణ. అందుకు నిమ్మరసం ఎలా ఉపయోగించాలో. మీరు చదివి అనుసరిస్తే, మీ జుట్టు పొడవుగా మరియు ఆరోగ్యంగా పెరుగుతుంది. షాంపూతో నిమ్మరసం జుట్టు సమస్యలను పరిష్కరించడానికి నిమ్మరసం నేరుగా తలపై వేయకూడదు. నిమ్మకాయలోని ఎసిటిక్ గుణాలు తలపై చికాకు మరియు దురదకు కారణమవుతాయి. కావాలనుకుంటే షాంపూతో పాటు నిమ్మరసాన్ని ఉపయోగించవచ్చు. తేలికపాటి షాంపూతో 1 స్పూన్ నిమ్మరసం కలపండి, మీ తలపై రుద్దండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. దీనివల్ల జుట్టు చక్కగా కనిపిస్తుంది.

కొబ్బరి నూనెతో నిమ్మరసం కొబ్బరి నూనెతో నిమ్మరసం కలిపితే చుండ్రును వదిలించుకుని స్కాల్ప్ ఫీడ్ పొందుతారు. నిమ్మకాయలోని ఎసిటిక్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొబ్బరి నూనె నెత్తికి పోషణ మరియు పోషణను అందిస్తాయి. కొబ్బరి నూనెతో 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపండి, తలపై రాయండి, సున్నితంగా మసాజ్ చేయండి, 1 గంట నానబెట్టండి, తరువాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. బాదం నూనెతో నిమ్మరసం బాధిత జుట్టు నివారణకు, నిమ్మరసాన్ని తేనె మరియు బాదం నూనెతో కలపండి, నెత్తిమీద పూయండి మరియు కొద్దిసేపు మెత్తగా మసాజ్ చేయండి.

పెరుగు నిమ్మరసం ఒక గిన్నెలో ఒక కప్పు పెరుగు తీసుకొని, 1 స్పూన్ నిమ్మరసంతో కలపండి, తలపై అప్లై చేసి, సున్నితంగా మసాజ్ చేయండి, కొద్దిసేపు నానబెట్టి, తేలికపాటి షాంపూతో తలస్నానం చేయాలి. ఈ హెయిర్ మాస్క్ చుండ్రును తొలగిస్తుంది, తలకు అవసరమైన పోషకాలను అందిస్తుంది మరియు జుట్టు బాగా పెరగడానికి సహాయపడుతుంది. మంచి ఫలితం కోసం వారానికి రెండుసార్లు ఈ ప్యాక్ వాడండి. వేపతో నిమ్మరసం మీరు నిమ్మరసం వేప ఆకులతో కలిపితే, మీరు చుండ్రు నుండి బయటపడతారు మరియు తలపై కలిగే ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుండి బయటపడతారు. వేప ఆకును గ్రైండ్ చేసి పేస్ట్ చేసి, 2 స్పూన్ల నిమ్మరసం వేసి, స్కాలోప్ కు అప్లై చేసి, 1/2 గంటలు నానబెట్టి, తరువాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించడం మంచిది.

గుడ్డులోని తెల్లసొనతో నిమ్మరసం ఒక గిన్నెలో గుడ్డులోని తెల్లసొన తీసుకోండి, 2 స్పూన్ల నిమ్మరసంతో బాగా కలపండి. తరువాత మిశ్రమాన్ని జుట్టు మరియు తలపై రాయండి, 20 నిమిషాలు నానబెట్టి, ఆపై తేలికపాటి షాంపూ వేయండి. వారానికి ఒకసారి ఇలా చేస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది మరియు జుట్టు బాగా పెరుగుతుంది. నీటితో నిమ్మరసం ఒక కప్పు నీటిలో 3-4 టేబుల్ స్పూన్ల నిమ్మరసం కలపండి. తలకు షాంపూ చేసి, సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి, ఈ నిమ్మరసంతో మీ తలను శుభ్రం చేసుకోండి. దీన్ని తలకు రాసి కొన్ని నిమిషాలు నానబెట్టి, ఆపై మీ జుట్టును శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా చేసేటప్పుడు కళ్ళు మూసుకుని ఉండండి. మీ జుట్టు ప్రకాశవంతంగా మరియు ఆరోగ్యంగా కనిపించే విధంగా వారానికి ఒకసారి ఈ విధానాన్ని పాటించండి.

పోలీస్ అధికారి సునీల్ కుమార్‌కు చుక్కెదురు

సస్పెన్షన్ పొడిగించిన ప్రభుత్వం

అమరావతి,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం జూన్ 30వరకూ పొడిగించింది. ఆయనపై ఉన్న కేసుల దృష్ట్యా పవీవిరమణ వరకు ఇక విధుల్లో చేరే అవకాశం లేకుండా పోయింది. ఈ నెల 24 నాటికి ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలో 18న భేటీ అయిన రివ్యూ కమిటీ ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంతో పాటు అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ కొనసాగుతోంది. వీటితో పాటు ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై సోషల్ మీడియా వేదికగా ఆయన వ్యాఖ్యలు చేసిన అంశంపై విచారణాధికారి తన నివేదికను సమర్పించాల్సి ఉంది.ప్రస్తుతం నాలుగు కేసుల్లో ఆయనపై విచారణ జరుగుతున్నందున సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా రివ్యూ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సస్పెన్షన్‌ను తొలగించడం సబబు కాదని ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆయనపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్ పూర్తయ్యే వరకూ లేదా పదవీ విరమణల్లో ఏది ముందైతే అప్పటి వరకూ సస్పెన్షన్‌లో కొనసాగించాలని కమిటీ చేసిన సిఫారసులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఎస్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న ఆభియోగాలపై సునీల్‌కుమార్‌ను ప్రభుత్వం తొలుత 2025 మార్చి 2న సస్పెండ్ చేసింది. అప్పటి నుంచీ ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు.

నది దాటుకుంటూ వచ్చిన విద్యార్థులు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థిని హాజరు

విజయవాడ, ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): మన్యం జిల్లాలోని నాగవల్లి నది దాటుకుంటూ ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు రాయడానికి విద్యార్థులువెళ్లారు. వేరే మార్గం లేక వారు నది దీటుకుంటూ వచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం చాణక్య కాలేజీకి చెందిన యర్రా హేమశ్రీ ఉప్పులూరు గ్రామానికి చెందిన విద్యార్థి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినా సోమవారం ఇంటర్ మీడియట్ పరిక్షలకు తన తండ్రి సహకారంతో హజరైనట్లు చాణక్య కాలేజీ ప్రతినిధి చెప్పారు. హేమశ్రీ తన కాలేజీలో బెస్ట్ విద్యార్థిని చెప్పారు. నడవలేని స్తితిలో ఉన్నప్పటి హేమశ్రీ పరిక్షలకు హజరైనట్లు చెప్పారు. మార్చి 24 వరకు జరగనున్న పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సిసిటివి కెమెరాల నిఘా ఉంటుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జిల్లా స్థాయి పరీక్షా కమిటీలు (డిఇసి), ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు నిరంతరం తనిఖీలు చేస్తాయని పేర్కొన్నారు. పరీక్ష సమయం దాటి నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర సమస్యల కోసం బోర్డు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబరు 18004251531కు ఫోన్ చేయాలని వెల్లడించారు.

రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

మున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు... డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్... మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

హైదరాబాద్,ఫిబ్రవరి23(ఆర్ఎన్ఎ): సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆర్ఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బ్జడెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ స్జబెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బ్జడెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీనీ గౌరవించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు.

అనూరియా వ్యాధిపై ఇంటింటి సర్వే

73 శాంపిల్స్ సేకరించి పరీక్షలకు అందచేత... నలుగురు మృతి..12 మంది ఆస్పత్రుల్లో చికిత్స... అధికారులతో కలసి సమీక్షించిన కలెక్టర్ కీర్తి

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 23 (ఆర్ఎన్ఎ): అనూరియా వ్యాధితో రాజమహేంద్ర దవరంలో ఆసుపత్రుల్లో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరిందని జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని ఆమె తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇంటింటా సర్వే నిర్వహించి 73 శాంపిల్స్ సేకరించామని వివరించారు. అలాగే పాల వ్యాపారికి చెందిన 42 గేదెల నుంచి పాలు సేకరించి.. ఆ శాంపిల్స్‌ను కూడా హైదరాబాద్ ల్యాబొరేటరీలకు పంపామన్నారు. రాజమహేంద్రవరంలో చోటు చేసుకున్న అనూరియా అంటే మూత్రం నిలిచిపోవడంపై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ ఘటనకు సంబంధించిన అంశాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ÷ూజమహేంద్రవరంలోని లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఫిబ్రవరి 15 నుంచి పలువురు వాంతులవడం, మూత్ర విసర్జన కాకపోవడం, కడుపు ఉబ్బరం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ఈ రకమైన కారణాలతో 14 మంది నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో బి.కనకరత్నం(76), తాడి కృష్ణవేడి(75) ఇప్పటికే మృతిచెందారు. వ్యాధికి గురైన వారిలో 60 ఏళ్లు పైబడిన వారే అధికంగా ఉన్నారు. 5 నెలల శిశువుతో పాటు మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే అనూరియా వ్యాధి బారినపడిన వారందరికి ఒకే వ్యక్తి పాలు సరఫరా చేస్తున్నట్లు వైద్యధికారులకు బాధితులు వెల్లడించారు. దీంతో పాల కల్తీ జరిగి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు. శివరాత్రి అంటే.. ఫిబ్రవరి 15న పాలు,పెరుగు చేదుగా అనిపించాయని బాధితులు వివరించారు. దీంతో పాల సదరు వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే బాధితుల రక్త, మూత్ర నమూనాలను ల్యాబ్‌కు పంపారు. ఆ నమూనాలకు నివేదికలు అందాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఇందులో కొత్త కేసులేవి నమోదు కాలేదని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

మైనర్,మానసిక రోగి పై అత్యాచారం, వ్యక్తికి 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (నేటి మనదేశమ్),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్. సరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామము కు చెందిన ఇడ్డీ రంగా తన ఫిర్యాదులో 2019 మార్చి 19 న బూర్గంపాడు పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదు లో తన తమ్ముడు ఇడి భాస్కర్ తన మరదలు అరుణలు మరణించిన కారణంగా వారి మైనర్ పిల్లలు కుమార్తె ,కుమారుడు తన వద్దనే ఉంచుకొని వారి మంచి చెడు చూసుకుంటూ ఉంటున్నారని, తన తమ్ముడి కూతురు మైనరు,మానసిక రోగి యని, తను 19/03/2019 తన ఇంటి నుండి నగదు, బంగారు , తన సెల్ ఫోను తీసుకొని వెళ్ళినదని తన బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు. తదుపరి తన తమ్ముడి కుమారుడు రాత్రి సమయంలో ఆటోలో మైనరు బాలిక వెళ్ళిపోయినదని చెప్పగా ఆమె ఆచూకీ తెలుపమని బూర్గంపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ నాగయ్య కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ జి. మధుసూదన్ రావు దర్యాప్తులో తను మూడు వారాల

గర్భవతి అని ఖమ్మం కోర్టు కు నివేదించగా అప్పటి మొదటి అదనపు జిల్లా జడ్జ్ (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) వి .బాల భాస్కర్ 2019 జూన్ 11న ప్రెగ్నెన్సీని తీసివేయాలన్న అనుమతి ప్రకారము ఆ మైనర్ యొక్క ప్రెగ్నెన్సీను తీసివేశారు. దర్యాప్తులో సారపాక గాంధీనగర్ కు చెందిన నూనావత్ నవీన్ ఈ అత్యాచారానికి పాల్పడినాడని దర్యాప్తు ఆధారంగా అతనిపై అప్పటి పాల్వంచ డిఎస్పి కె.ఆర్.కె ప్రసాద్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టు లో వాదోపవాదాలు విన్న అనంతరం నూనావత్ నవీన్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం 2సం రాలు కఠిన కారాగార శిక్ష ,రు. 5000/- జరిమానా, సెక్షన్ భారత శిక్షా స్మృతి 336(ఎ) ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష , ఐదువేలు జరిమానా మొత్తం పదివేల రూపాయల జరిమాన చెల్లించని యెడల ఆరు నెలలు కఠినకారా గార శిక్షవిధిస్తూ, రెండు కటిన కారాగారా శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. అప్పటి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ వీరభద్రం, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి.ఎండి అక్రమ్ లు సహకరించారు.

ఎస్ఎస్సి ఇంటర్ విద్యార్థులు టైం టేబుల్ ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట ఫ్రిబావరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి) పదవ తరగతి ఇంటర్ విద్యార్థుల వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని శ్రీ వీరధర్మజ మాణికేశ్వరి మాత నారాయణపేట ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కన్వీనర్ రామ్ రెడ్డి టైం టేబుల్ క్యాలెండర్ను రూపొందించారు ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి హెచ్ సుదర్శన్ రావు కౌన్సిలర్ బండి రాజేశ్వరి శివరామిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే పిఏ మాధవరెడ్డి లు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ టైం టేబుల ప్యాకెట్ క్యాలెండర్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కోనగిరి హనుమంతు సరాఫ్ నాగరాజు ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు వాల్వేకర్ నికేతన్ దశరథ్ తమ్మలి సత్యనారాయణ కొండల శ్రీనివాస్ మాన్య జయప్రకాష్ ఏ సునీల్ మల్లేష్ మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నూతన కౌన్సిలర్లను సన్మానించిన ఎస్ ఎస్ కే సమాజ్

నారాయణపేట ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి) నారాయణపేట మున్సిపాలిటీలో ఎన్నికైన ఎస్ ఎస్ కే సమాజ్ కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లను సోమవారంశ్రీ సోమావంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ధూల్ పేట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .నూతన కౌన్సిలర్లు అంబికా శ్రీనివాస్,కే.ప్రభాకర్ ,రాజేష్ ఘాట్ లను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ప్రజలు మీపై పెట్టిన నమ్మక్కన్ని వమ్ము చేయకుండా మీ ద్రుష్టి కి వచ్చిన పనులను పూర్తి చేయని అభివృద్ధి చేయాలని సమాజ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు నారాయణరావు నగరి,నాగేందర్ మిస్కిన్,సుక్దేవ్

15వార్డ్ అన్ని విధాలఅభివృద్ధికి సైనికురాలుగా పనిచేస్తా

బండి రాజేశ్వరి శివరాంరెడ్డి కౌన్సిలర్

నారాయణపేట ఫ్రిబావరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి) జాతి కుల మత చిన్న పెద్ద బేధం లేకుండా 15వార్డ్ అన్నివిధాల అభివృద్ధికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి నిరంతరం సైనికురాలుగా పనిచేస్తాఅని నూతనంగా ఎన్నికైన ఆవార్డ్ కౌన్సిలర్ బండి రాజేశ్వరి శివరాం రెడ్డి అన్నారు తనకు ఓటు వేసి గెలిపించిన వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు సోమవారం మార్కెట్ కమిటి వైస్ చేర్మెన్ కొనంగేరి హన్మంతు ఆధ్వర్యంలో కౌన్స్ లర్ బండి రాజేశ్వరి శివరామ్ రెడ్డి ని గజమాల శాలువలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంపిణి చేశారు ఇకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటపతి రాములు చక్రధర్ కొనంగేరి శ్రీనివాస్ జనార్ధన్ సరస్వతి లక్ష్మి నర్సింగమ్మతదితరులు పాల్గొన్నారు అదేవిదంగా ఆదివారం రాత్రి రజక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ ఆధ్వర్యంలోనూతన కౌన్స్ లర్ ను పూలమాల శాలువ తో సత్కరించారు ఈకార్య క్రమంలో లలితమ్మ నారాయణమ్మ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు, అంబాజీ,రమేష్,రేణుక,నారాయణ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు సబ్ ఆర్డినేటర్ మృతి

- పృథ్వీరాజ్ సేవలు అభినందనీయం
- పాడేమోసిన సిద్దిపేట కమిషనర్
- దహన సంస్కారానికి ఆర్థిక సహాయం

సిద్దిపేట, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): సబ్ ఆర్డినేటర్ పృథ్వీరాజ్ సేవలు అభినందనీయం సిద్దిపేట కమిషనర్ అశ్రిత్ కుమార్ అన్నారు .సిద్దిపేట పురపాలక సంఘ ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా విధులు నిర్వర్తిస్తున్న పృథ్వీ రాజ్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పురపాలక కమిషనర్ అశ్రిత్ కుమార్ హుటాహుటిన హైదరాబాద్ నుండి సిద్దిపేట ప్రభుత్వాస్పత్రి మార్చురి రూంలోన్న శవాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మాజీ చైర్మెన్ కడవేర్గు రాజనర్సు బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీచ్చారు. అనంతరం దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు. పృథ్వీరాజ్ అంతిమయాత్రలో సిబ్బందితో కలిసి కమిషనర్ పాల్గొని పాడేమోశారు. విధి నిర్వహణలో ఎప్పుడూ చురుకుగా ఉండి చిన్న వయసులో మరణించటం పట్ల పురపాలక సంఘ సిబ్బంది అంతా శోఖ సంద్రంలో మునిగిపోయారు. ఆసుపత్రి వద్ద ప్రజాప్రతినిధులు సాకి ఆనంద్,గ్యాదరి రవి,ధర్మవరం బ్రహ్మం,ఊదర మణిదీప్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే..

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (నేటి మనదేశమ్),కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

అదిలాబాద్ ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి. ఉట్నూర్ లోని షాంపూర్ వాగులో బోల్తా పడిన బస్సు ప్రమాదంలో గాయపడ్డ వారిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు.ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ రిమ్స్ కు వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడారు.ప్రమాదం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.చికిత్స క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, పలువురు వైద్యులు బీజేపీ నాయకులు ఉన్నారు.

బీజేపీ నేతల నిరసన

అదిలాబాద్ ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి. కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండిస్తూ అదిలాబాద్ కలెక్టర్ చౌరస్తా వద్ద బీజేపీ శ్రేణులు సోమవారం నిరసన చేపట్టాయి.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేసేందుకు యత్రించగా పోలీసులు అడ్డుకున్నారు.ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదని,బాధ్యతల పై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దినేష్ మటోలియా, వేదవ్యాస్,కృష్ణ యాదవ్, ముకుంద,సతీష్ ,బండారి పోషాలు,గంట జీవన్,భీమ్సేన్ రెడ్డి,రాము,సాయి బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-మొత్తం 154 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 23: నేటి మన దేశమ్ ప్రతినిధి

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15,డీఆర్డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సిరిసిల్ల, ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట, డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపులి సంచారంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీక్ష

- ఫారెస్ట్ రేంజు అధికారులతో వివరాల సేకరణ
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు

వేములవాడ, ఫిబ్రవరి 23: నేటి మన దేశమ్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి-మోత్కూరావుపేట జంగల్ లో పెద్దపులి సంచారిస్తుందనే సమాచారంతో సోమవారం ఫారెస్ట్ రేంజు అధికారులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు.మోత్కూరావుపేట (చందుర్తి-తొర్తి) అటవీ ప్రాంతంలో పాదముద్రాల గుర్తించినట్లు ప్రభుత్వ విప్ కు అటవీ శాఖ అధికారులు ప్రభుత్వ విప్ కు తెలిపారు.మోత్కూరావుపేట నుండి చందుర్తి జంగల్ రోడ్డు గుండా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు.స్థానిక ప్రజల్లో భయం నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అటవీ శాఖ అధికారులకు ప్రభుత్వ విప్ సూచించారు.గ్రామస్తుల భద్రత దృష్ట్యా సమీప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.పులుల సంచారం ఉన్న ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో కట్టివేయాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Truhome FINANCE

లిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్జ్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
వెబ్‌సైట్ : http://www.truhomefinance.in

భౌతిక స్వాధీనత నోటీస్

ఈ క్రింద పేర్కొన్న ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అభీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (సెర్సాఫై చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు(చట్టం)లోని సెక్షన్13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది **21-02-2026** న దిగువ వివరించిన తనఖా ఆస్తిని భౌతికంగా స్వాధీన పరచుకున్నారు.

ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీవారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తితో యెవ్వరు కూడా ఎటువంటి లావాదేవీలు చేయకూడదనీ, చేసినచో క్రింద పేర్కొనబడిన బాకీ దానిమీద వడ్డీకి లోబడి మాత్రమే ఉంటుంది.

చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను లీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

రుణగ్రహీతల పేరు మరియు చిరునామా

శ్రీ కుచ్చలకంటి రణ్‌వీర్ కుమార్
శ్రీమతి అల్లూరు శిల్ప
డోర్ నెం 10-1-99/4/ఎ20, ఫ్లాట్ నం.-20, కృష్ణ నిలయం, రోడ్ నెం 03, భాగ్య నగర్ కాలనీ, కర్మన్‌ఘాట్, లింగోజిగూడ, విటిసి, సరూర్‌నగర్, కె.వి. రంగారెడ్డి జిల్లా , తెలంగాణ-500035

డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ

డిమాండ్ నోటీసు తేదీ-12-09-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ.5319304/- (యాభై మూడు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే) 30-09-2025 నాటికి లోన్ ఖాతా నంబర్ THLHHMGR0000849

తనఖా ఆస్తి వివరాలు

2033 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి (సేల్ డీడ్ ప్రకారం), ఘట్కేసర్ (పి) గ్రామంలో ఉన్న సర్వే నంబర్ (లు) 244, 320 (పార్ట్), 324 లో ఉన్న ప్లాట్ నంబర్ 7 8 (వెస్టన్ పార్ట్ ఓపెన్ ల్యాండ్), ఘట్‌కేసర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉంది, సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇంటి నంబర్ 11-218 , దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు: 40 వెడల్పు రోడ్ పడమర: 20 వెడల్పు రోడ్
యుడిఎస్ 2033 చదరపు గజాలలో (ఎఐఎస్‌ప్రకారం), 56 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి ప్లాట్ నంబర్ 7.8 (వెస్టన్ పార్ట్) మరియు ఓపెన్ ల్యాండ్, సర్వే నంబర్ 244, 320 (పార్ట్), 324 లో ఉన్నది. ఫ్లాట్ నెం.304, మాధవ్ మెడోస్ గ్రామంలోని మూడవ అంతస్తులో, ఘట్కేసర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కలదు. హద్దులు:
ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై,
తూర్పు: ఫ్లాట్ నం 303, పశ్చిమం: ఓపెన్ టు స్కై,
ఇది ఘట్కేసర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు మేడ్చల్-మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉంది.

స్థలం: మేడ్చల్-మల్కాజిగిరి
తేది: 21-02-2026

నం/-అధీకృత అధికారి-ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

వద్దే వద్దంటున్న అజిత్ ఫ్యాన్స్

తమిళ టాప్ స్టార్లలో ఒకడైన అజిత్‌కు వీరం, వేదాళం, విశ్వాసం చిత్రాలతో మరపురాని విజయాలు అందించాడు దర్శకుడు శివ. తమిళంలో ఒకప్పుడు పేరున్న సినిమాటోగ్రాఫర్ అయిన శివ.. తెలుగులో దర్శకుడిగా పరిచయం కావడం విశేషం. గోపీచంద్ హీరోగా శౌర్యం, శంఖం సినిమాలు తీశాడతను. తర్వాత సొంత భాషలో 'విక్రమార్కుడు' సినిమాను 'సిరుత్తై' పేరుతో రీమేక్ చేస్తే అది పెద్ద హిట్టయింది. ఆపై అతను సొంత కథలతో వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం సినిమాలు తీశాడు. ఇందులో వివేగం మినహా సినిమాలు బ్లాక్ బస్టర్లు అయ్యాయి. ఐతే అజిత్‌కు మూడు హిట్లు ఇచ్చినా సరే.. తన విషయంలో అజిత్ ఫ్యాన్స్ నుంచి మిశ్రమ స్పందన వస్తుంటుంది. అజిత్‌ను ఒక మూసలోకి తీసుకెళ్లిపోయాడని.. రొటీన్ సినిమాలు తీసి విసిగించాడని అంటుంటారు. ఐతే అజిత్ కాకుండా శివ వేరే హీరోలతో సినిమాలు తీస్తే అస్సలు వర్కవుట్ కాలేదు. సూపర్ స్టార్ రజినీకాంత్‌తో తీసిన 'అన్నాత్తే', సూర్యతో చేసిన 'కంగువ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. దీంతో శివ పట్ల కోలీవుడ్లో బాగా వ్యతిరేకత వచ్చేసింది. తనతో సినిమా చేయడానికి స్టార్లు ఇప్పుడు భయపడుతున్నారు. ఇలాంటి టైంలో అజిత్ మళ్లీ అతడికి అవకాశమిచ్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. వరుస ఫ్లాపుల తర్వాత గత ఏడాది 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో హిట్ ట్రాక్ ఎక్కాడు అజిత్. ఆ సినిమా అభిమానులకు గొప్ప ఊరటనిచ్చింది. ఐతే ఆ సినిమా తీసిన ఆధిక్ రవిచంద్రన్‌తోనే ఇంకో సినిమాను అజిత్ లైన్లో పెట్టాడు. కానీ ఇప్పుడేమో లైనప్ మారిందంటున్నారు. మధ్యలోకి శివ సినిమా వచ్చిందని.. దాన్నే ముందుకు తీసుకెళ్తున్నాడని.. ఆ తర్వాతే ఆధిక్ సినిమా ఉంటుందని అంటున్నారు. కానీ అజిత్ ఫ్యాన్స్ దీని పట్ల నెగెటివ్‌గా స్పందిస్తున్నారు. శివ మళ్లీ రొటీన్ సినిమా తీస్తాడని.. ఫామ్‌లో లేని అతడితో మళ్లీ జట్టు కట్టడం అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. లేక లేక ఒక పెద్ద హిట్ ఇచ్చిన ఆధిక్‌ను వదిలేసిన శివతో వెళ్లడాన్ని వాళ్లు అంగీకరించలేకపోతున్నారు. మారుతితో ప్రభాస్ సినిమా చేస్తుంటే ఫ్యాన్స్ వ్యతిరేకించినట్లే.. అజిత్ అభిమానులు కూడా ఇప్పుడు శివ సినిమా విషయంలో నెగెటివ్‌గా స్పందిస్తున్నారు.



బలవంత్ బిజినెస్ వర్కౌట్ అయ్యిందా

మొన్న శుక్రవారం విడుదలైన సినిమాల్లో ప్రమోషన్ల పరంగా బాగా హడావిడి చేసింది హే బలవంత్ ఒక్కటే. మిగిలినవి కూడా పబ్లిసిటీ చేశాయి కానీ దీని మీద వచ్చిన అటెన్షన్ వేరేవాటికి రాలేదన్నది వాస్తవం. అయితే ఫోకస్ బాగానే పడింది కానీ బాక్సాఫీస్ దగ్గర బలవంత్ సౌండ్ ఏమంత బిగ్గరగా లేదు. నిన్న ఆదివారం అయినప్పటికీ చాలా చోట్ల ఆక్యుపెన్సీలు సగం కంటే తక్కువ స్థాయిలో ఉన్నాయి. సాయంత్రం క్రికెట్ మ్యాచ్ ప్రభావం కొంత ఉందనుకున్నా.. ఉదయం, మధ్యాన్నం షోలలో కూడా మేజిక్ జరగలేదు. హైదరాబాద్ లాంటి నగరాల్లో జనాలు కనిపించగా బిసి సెంటర్స్ లో మాత్రం బలవంత్ ఎదురీదుతున్న వైనం స్పష్టం. ముఖ్యంగా బిజినెస్ బిజినెస్ అంటూ టీమ్ తెగ ఊదరగొట్టిన పాయింటే ఫ్యామిలీ ఆడియన్స్ ని దూరం చేసినట్టుగా కనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు అది క్రియేటివ్ గా అనిపించి ఉండొచ్చు కానీ నరేష్ తో చేయించిన వ్యాపారం ఏదైతే ఉందో అది కుటుంబాలు అంగీకరించేది కాదు. దానికి జస్టిఫికేషన్, ఎమోషన్స్ తగినంత జోడించినా అవి పూర్తి కన్విన్సింగ్ గా లేకపోగా సదరు బిజినెస్ ని సమర్ధించుకునేందుకు పడిన ప్రయాస ప్రభావం చూపించింది. ట్రేడ్ టాక్ ప్రకారం వీకెండ్ వరకు హే బలవంత్ వరల్డ్ వైడ్ గ్రాస్ అయిదు కోట్లు దాటిందట. ఇలా అయితే బ్రేక్ ఈవెన్ ఇంకా దూరంలో ఉన్నట్టే ఈ శుక్రవారం విష్ణు విన్యాసం రిలీజవుతున్న నేపథ్యంలో హే బలవంత్ వీక్ డేస్ లో ఏం చేస్తుందనేది చూడాలి. బాక్సాఫీస్ తత్వం బోధ పడిందో ఏమో ప్రస్తుతానికి టీమ్ అయితే ప్రచారాన్ని ఆపేసింది. నిర్మాత చెప్పిన ప్రకారం ఓవర్సీస్ లో వన్ మిలియన్ దాటాలి కానీ ప్రస్తుతం సగానికే పోరాడుతున్న వైనం స్పష్టం. అన్ని వర్గాలను మెప్పించే యునానిమాస్ టాక్ వస్తే వేరుగా ఉండేది కానీ ఇలాంటి రెస్పాన్స్ తోనే కొంచెం సమస్య ఉంటుంది. సుహాస్ కోణంలో చూస్తే గ్రాస్ పరంగా తనకిది పెద్ద నెంబర్ అవుతుందా లేదా అనేది వచ్చే వీకెండ్ తో తేలిపోతుంది. రాబోయే రెండు వారాలు శ్రీవిష్ణు డామినేషన్ ఉండటం ఖాయం.

జననాగయన్... విజయ్ కీలక నిర్ణయం?

అంతా అనుకున్న ప్రకారం జరిగి ఉంటే.. తమిళ టాప్ స్టార్ విజయ్ చివరి చిత్రం 'జననాగయన్' విడుదలై ఆరు వారాలు దాటిపోయి ఉండాలి. కానీ జనవరి 9న సంక్రాంతి కానుకగా రావాల్సిన సినిమా.. సెన్సార్ సమస్యల వల్ల అనూహ్యంగా వాయిదా పడిపోయింది. వాయిదా అంటే రెండు మూడు రోజులే అని ముందు అనుకున్నారు. కానీ వారాలు గడిచినా ఆ సినిమా విడుదల కాలేదు. ఇంకో రెండు నెలల్లో తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి చిత్ర బృందం విశ్వ ప్రయత్నం చేసింది. కానీ కుదరలేదు. ఈ నెలలో రిలీజ్ లేదంటే.. ఇక ఎన్నికలయ్యే వరకు సినిమా రాదని ఫిక్సయిపోవాల్సిందే. త్వరలో తమిళనాట ఎన్నికల కోడ్ రాబోతోంది. ఆ టైంలో ఇలాంటి పొలిటికల్ టచ్ ఉన్న సినిమాను రిలీజ్ చేయడం మరింత కష్టమవుతుంది. కాబట్టి అందరూ ఎన్నికల తర్వాతే ఈ సినిమా వస్తుందని ఒక నిర్ణయానికి వచ్చేశారు. ఏప్రిల్ మధ్యలో ఎన్నికలు జరగనున్నాయి. కాబట్టి వెంటనే ఆ నెల చివర్లో సినిమా రిలీజవుతుందేమో అనుకున్నారు ఫ్యాన్స్. కానీ తాజా సమాచారం ప్రకారం ఎన్నికలు అయిన వెంటనే కూడా సినిమా విడుదల కాబోదట. ఫలితాలు కూడా వచ్చాక, జూన్‌లో మంచి ముహూర్తానికి సినిమా విడుదల కానున్నట్లు తాజా సమాచారం. జూన్ 22న విజయ్ పుట్టిన రోజుకే 'జననాయగన్'ను రిలీజ్ చేయడానికి టీం ఒక నిర్ణయానికి వచ్చిందట. ఎన్నికల కోసం ఈ సినిమాను ఉపయోగించుకోవాలన్న విజయ్ కోరిక ఫలించలేదు. కాబట్టి ఎన్నికలు అయ్యాక ఎప్పుడు రిలీజైనా ఇబ్బంది లేదు. ఐతే ఫలితాలు వచ్చాయంటే అప్పుడు విజయ్ పవర్ ఫుల్ పొజిషన్లో ఉంటాడనే ఒక అంచనా ఉంది. ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. అప్పుడు 'జననాయగన్'కు సెన్సార్ లేదా ఇంకే విధంగానూ అడ్డంకులు ఉండకపోవచ్చు. అంతకంటే ముందు రిలీజ్ చేస్తే మాత్రం చాలా సీన్లు, డైలాగులకు కత్తెర వేయాల్సి రావచ్చు. కాబట్టి ఆ అవకాశం ఇవ్వకుండా.. ఎన్నికల ఫలితాలు వచ్చాక, ఫ్యాన్స్ బాగా సెలబ్రేట్ చేసుకునే రోజైన జూన్ 22నే ఆ సినిమాను రిలీజ్ చేయడానికి విజయ్ అండ్ కో ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

బిజినెస్ న్యూస్

లాభాలతో ముగిసిన సూచీలు.. 25,700 ఎగువకు నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ ఆ దేశ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,906.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,814.71) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 83,486.15 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 479.95 పాయింట్ల లాభంతో 83,294.66 వద్ద ముగిసింది. నిఫ్టీ 141.75 పాయింట్ల లాభంతో 25,713 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. క్వాలిటీ వాల్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5147 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సుప్రీం తీర్పు ఎఫెక్ట్.. రేపటి నుంచి ట్రంప్ టారిఫ్‌లు బంద్

ప్రపంచదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన టారిఫ్‌లు చెల్లవని అగ్రరాజ్య సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తీర్పునకు అనుగుణంగా అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు చెల్లవని చెప్పిన టారిఫ్ లను మంగళవారం నుంచి వసూలు చేయబోమని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ప్రకటించింది. 'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ట్రంప్ విధించిన టారిఫ్‌ల వసూళ్లను.. అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ నుంచి నిలిపివేయనున్నట్లు పేర్కొంది. ఇదే సమాచారాన్ని ఇప్పటికే దిగుమతిదారులకు అందజేసినట్లు తెలిపింది. అయితే, ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన టారిఫ్‌లను రిఫండ్ చేస్తారా? లేదా? అన్నదానిపై కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పష్టతనివ్వలేదు. ఈ టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా (ఖూఖా) సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన మూడు రోజుల తర్వాత నిలిపివేతపై ప్రకటన వెలువడటం గమనార్హం. అధ్యక్షుడి అత్యవసర అధికారాల చట్టాన్ని వినియోగిస్తూ ప్రతీకార సుంకాలు విధించడాన్ని తప్పుబట్టిన అగ్రరాజ్య అత్యున్నత న్యాయస్థానం.. ఆ టారిఫ్‌లను రద్దు చేస్తూ ఫిబ్రవరి 20న తీర్పు వెలువరించింది. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ప్రపంచదేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు మళ్లీ ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు ఫిబ్రవరి 24వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని చెప్పినప్పటికీ.. ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు ఇంకా జారీ కాలేదు. దీంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచే వర్తిస్తాయా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కాగా.. ఈ పరిణామాలతో భారత్‌పై సుంకాలు 50శాతం నుంచి 15 శాతానికి దిగొచ్చాయి.

భారీగా పతనమైన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు సోమవారం నాటి ట్రేడింగ్ ఆరంభం నుంచి భారీగా పతనం అవుతున్నాయి. ఒకానొక దశలో దాదాపు 20%శాతం పతనమయ్యాయి. ఆ తర్వాత కొద్దిగా కోలుకొన్నా.. భారీ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. తమ బ్యాంక్ చండీగఢ్ బ్రాంచిలో రూ.590 కోట్ల మేరకు కుంభకోణం జరిగినట్లు అనుమానిస్తున్నామని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రకటించింది. గవర్నమెంట్ ఖాతాల నిర్వహణలో ఈ మోసం జరిగినట్లు భావిస్తున్నారు. ఫలితంగా ఇన్వెస్టర్లలో ఆందోళన తీవ్రమైంది. దీంతో నేడు ట్రేడింగ్ మొదలైన వెంటనే ఈ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇక ఉదయం 11.08 సమయంలో 15.28శాతం నష్టంతో రూ.70.75 వద్ద ట్రేడవుతున్నాయి. హరియాణా ప్రభుత్వ విభాగం ఒకటి ఈ బ్యాంకులో తమ ఖాతాను క్లోజ్ చేసి నిధులను బదిలీచేయమని కోరగా ఈ కుంభకోణం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సదరు విభాగ పుస్తకాల్లో నగదు.. బ్యాంక్‌ఖాతాలో మొత్తానికి సరిపోలకపోవడంతో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో హరియాణా ప్రభుత్వంలోని పలు శాఖలు తమ ఖాతాలను సరిచూసుకోవడం మొదలుపెట్టాయి. అయితే చండీగఢ్ శాఖలోని ఖాతాల్లోనే ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

అత్యధిక బొగ్గు ఉత్పత్తి గనిగా గెవ్రా

కోర్బా: ఛత్తీస్‌గఢ్‌లో కోల్ ఇండియాకు చెందిన గెవ్రా గని, వచ్చే ఏడాది 63 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడం ద్వారా, ప్రపంచంలోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసే గనిగా అవతరిస్తుందని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) సీఎండీ హరీశ్ దుహాన్ వెల్లడించారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన ఎస్ఈసీఎల్ నిర్వహిస్తున్న గెవ్రా గని, మన దేశంలో అతి పెద్ద ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని. 1981 నుంచి ఈ గనిలో తవ్వకాలు సాగుతున్నాయి. ఈ ఏడాది 56 మి.టన్నుల బొగ్గు ఇక్కడ వెలికి తీయనున్నారు. ఈ గని సామర్థ్యాన్ని సంవత్సరానికి 70 మి.టన్నులకు విస్తరించడానికి ఇప్పటికే పర్యావరణ అనుమతి లభించింది కూడా. వచ్చే ఏడాదిలో గెవ్రా గని 63 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, ప్రపంచంలోనే నంబర్ వన్ గనిగా మారుతుందని హరీశ్ ధీమా వ్యక్తం చేశారు. అమెరికా (వయామింగ్)లోని పౌడర్ రివర్ బేసిన్‌లో ఉన్న బ్లాక్ థండర్ గని 61-62 మి.టన్నుల ఉత్పత్తితో ప్రపంచంలోనే అతి పెద్ద బొగ్గు గనిగా ఉంది. దీని తర్వాత నార్త్ యాంటెలోప్ రోషెల్ గని ఉంది. గెవ్రా గని ప్రతిష్ఠాత్మక లక్ష్యానికి అవసరమైన 4 ముఖ్యమైన వనరులు - భూమి, యంత్రాలు, మానవ వనరులు, బొగ్గు స్వీకరించే వినియోగదార్ల గిరాకీ అని వివరించారు. కచ్చితమైన ముందస్తు ప్రణాళికతో, అవసరమైన అన్ని వనరులను తమ బృందం కలిగి ఉందని హరీశ్ పేర్కొన్నారు. తగినంత భూమి, అవసరమైన అన్ని పరికరాలు, బొగ్గు సరఫరా కాంట్రాక్టులు, వినియోగదార్ల నుంచి బొగ్గుకు గిరాకీ కూడా బలంగా ఉందని వెల్లడించారు. భారతీయ రైల్వేల మద్దతుతో బలమైన మౌలిక సదుపాయాలు బొగ్గు తరలింపునకు సహాయపడతాయని తెలిపారు. ఎస్ఈసీఎల్‌లోనే 700 మెగావాట్ల సౌర ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోందని సీఎండీ తెలిపారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఖనిజాల్లో కొన్ని ప్రాజెక్టులను చేయడానికి కూడా జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు వివరించారు. '2026-27లో గెవ్రా గని నుంచి ఉత్పత్తిని 63 మి.టన్నులకు పెంచాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది ప్రస్తుతం 62 మి.టన్నులు ఉత్పత్తి చేస్తున్న ప్రపంచంలోనే అతి పెద్దదైన అమెరికాలోని బ్లాక్ థండర్ గనిని అధిగమిస్తుంద'ని ఎస్ఈసీఎల్ ఏరియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ త్యాగి కూడా పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్ల గ్యాంగ్ అరెస్ట్.ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి. సైబర్ క్రైమ్ పై ఉక్కు పాదం మోపుతూ,సైబర్ క్రైమ్ నేరాలను తగ్గించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం మరో అడుగు ముందుకు వేసిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠా గ్యాంగ్ ను అరెస్టు చేయడం జరిగిందని, ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు.ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల సమయంలో ఎన్‌టీఆర్ చౌక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నలుగురు సైబర్ మోసగాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ విషయమై అదే రోజు సాయంత్రం 06.30 గంటలకు జి.రమ్య ,ఎస్ఐపీ, ఆదిలాబాద్ ఐ టౌన్ వారు ఫిర్యాదు నమోదు చేశారు.నిందితులు కొంతకాలంగా ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజల వద్ద నుండి పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలోని మదర్‌బోర్డులు, బ్యాటరీలు,సాకెట్లు వేరుచేసి ఇతర రిపేర్ చేసిన ఫోన్లలో అమర్చేవారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి,వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్,ఎస్సైలు నాగనాథ్,అశోక్,రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వసూల్ రాజాగా హనుమకొండ దళిత అభివృద్ధి శాఖ లోని ఒక అధికారిపై వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలు



హన్మకొండ,ఫిబ్రవరి: 23(నేటిమనదేశమ్ ప్రతినిధి) హనుమకొండ జిల్లా దళిత అభివృద్ధి శాఖ డి.డి అడ్డగా, ఒక అధికారికి మాత్రం బదిలీలు ఉండవు అతను మాత్రం కింగ్ మేకర్ గా, ఉండి హాస్టల్ వెల్ఫేర్ ల ఆఫీసర్ బదిలీలలో వసూల్ రాజాగా వ్యవహరించి దాదాపు రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు వసూలు చేసుకొని ఇష్టారాజ్యంగా సీనియార్టీతో సంబంధం లేకుండా వ్యవహరించారని అయినవారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్న చందంగా అన్నితానై బదిలీల్లో ఏకపక్షంగా వ్యవహరించి అందిన కాటికి దోచుకున్నాడని ఆయన ఏకపక్ష నిర్ణయాలతో ఆయన అవినీతి దురాశకు బలైపోయిన పలువురు హెచ్ డబ్ల్యు ఓ లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు తాము ప్రజాస్వామ్య రాజ్యంలో ఉన్నామో లేక నిరంకుశ రాజ్యంలో ఉన్నామో అర్థం కావడం లేదని ఇటువంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో దళిత అభివృద్ధి శాఖ హెచ్ డబ్ల్యు ఓ లు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఫిబ్రవరి 23రోజున ఒక న్యూస్ పేపర్ లో కక్కుర్తి అధికారి అనే హెడ్డింగ్ తో వచ్చిన వార్త కు ఆగ మేఘాల మీద ఒక డివిజన్ పరిధిలోని హెచ్ డబ్ల్యూ ఓ ల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్క హెచ్ డబ్ల్యూ ఓ ల నుండి రాతపూర్వకంగా ఆ అధికారి పై వచ్చిన న్యూస్ అవాస్తమని రాయించుకున్నట్లు సమాచారం

పదోన్నతుల్లో కిరికిరి దళిత అభివృద్ధి శాఖ శాఖలో పనిచేస్తున్న వార్డెన్లకు ప్రతి సంవత్సరం పదోన్నతులు ఇవ్వాల్సి ఉంది. గ్రేడ్-2 వార్డెన్లుగా పనిచేస్తున్న వారికి గ్రేడ్-1 వార్డెన్ గా పదోన్నతి ఇచ్చేందుకు అనేక నిబంధనలు ఉన్నాయి. సీనియార్టీ ప్రకారం డిపార్ట్మెంటల్ టెస్టులు రాసి అర్హత పొందిన వారికి పదోన్నతులు ఇవ్వాలి. అయితే, ఈ శాఖ అధికారులు తమను ప్రసన్నం చేసుకున్న వారినే పదోన్నతుల జాబితాలో చేర్చారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రేడ్ 1 హెచ్ డబ్ల్యూ ఓ లకు,ఏ ఎస్ డబ్ల్యూ ఓ గా. సీనియార్టీ, కుల ప్రతిపాదికన ప్రమోషన్ ముందు వరుసలో ఉండవలసి ఉండగా , సీనియార్టీ తక్కువ ఉన్న వారిని ముందు వరుసలో ఇష్టానుసారంగా తయారు చేసి పంపిన జాబితాపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందడంతో ఆ ఫైలును వెనక్కి పంపినట్లు తెలిసింది. మరోసారి సక్రమంగా ఫైలును తయారు చేసి పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది, సీనియార్టీ ఉన్న హెచ్ డబ్ల్యూ ఓ లు హైకోర్టును ఆశ్రయించినట్లు సమాచారం

నెలకు రూ.2వేల నుండి 3వేలు సమర్పించుకోవాల్సిందే హనుమకొండ జిల్లా దళిత అభివృద్ధి శాఖ పరిధిలో(24)వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో (1400) మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. ఒక్కో హాస్టల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నా దళిత అభివృద్ధి శాఖ జిల్లా అధికారికి మాత్రం నెలకు రూ.,2వేలు నుండి 3 వేలు వరకు ప్రతి నెలా వార్డెన్లు మామూళ్లు సమర్పించుకోవాల్సిందే పిల్లల సంఖ్య తక్కువగా ఉందని, నెలకు రూ. 2వేలు నుండి 3వేలు చొప్పున ఇవ్వలేమని కోరినా,ఈ మొత్తాన్ని తగ్గించేందుకు ఆ అధికారి అంగీకరించటం లేదని పలువురు వార్డెన్లు వాపోతున్నారు.ఎవరైనా వార్డెన్లు సకాలంలో నగదు చెల్లించకపోతే వారికి మెమోలు ఇవ్వటం, ఆకస్మిక తనిఖీలతో ఇబ్బందులు పెట్టడం రివాజుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.నీతికి నిజాయితీకి నిదర్శంగా నిలబడే కలెక్టర్ న్యాయం చేస్తారన్న నమ్మకం తమకుందని పలువురు హెచ్ డబ్ల్యు ఓ లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ , ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.., ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్నందున విద్యార్థులకు నీటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల మౌళిక సదుపాయాల కల్పన పనులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, అంగన్వాడి భవన నిర్మాణ పనులు, మండల ప్రత్యేక అధికారులు పరిశీలిస్తూ, నిర్మాణాల ప్రగతి, నాణ్యత పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి)::జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డీఆర్ఎస్సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్ఓను సూచించారు.కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్స్ తొలగించాలని ఆదేశించారు.జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్‌డబి శాఖ సమీక్ష జరిపింది. జగిత్యాల--పెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాయపట్నం--కోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లి--రంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు.వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్‌తో పూడ్చాలని ఆదేశించారు.ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్‌హెచ్-63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌హెచ్-563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వై-జంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు.పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఆనంతరంజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి)::మాదకద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం ఆని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ఆన్నారు.జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసిజిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, యువతను దారి తప్పించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి యువతను రక్షించే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు అవసరమైన పునరావాస సేవలు అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేశామని వెల్లడించారు.విద్యాసంస్థల పరిసరాల్లో ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా సరిహద్దుల వద్ద తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసి, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచి, వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తామని స్పష్టం చేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థలు పోలీసు శాఖతో సమన్వయం చేసి యువతలో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. సమాజ సహకారంతోనే మాదకద్రవ్యాల రహిత జిల్లాను నిర్మించగలమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సుజాత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ, జిల్లా విద్యాధికారి కె. రాము, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం రాజకీయాల్లో కో-ఆప్షన్ హాట్‌టాపిక్

- 7వ డివిజన్ కార్పొరేటర్ గెలుపులో కీలక పాత్ర పోషించిన బత్తుల పోచయ్య ఆశలు

పెద్దపల్లి ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎర్చిల్లో రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. 7వ డివిజన్ కార్పొరేటర్‌గా వేగోళవు రమాదేవి--గంగ శ్రీను గెలుపులో ప్రధాన భూమిక పోషించిన బిత్తుల పోచయ్య ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుడి పదవిని ఆశిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్‌లో చెక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బలపరచే కార్యక్రమాలు, ప్రచారంలో సమ వ్యూహం, ఓటర్లను చేతివృత్తుడంలో పోచయ్య చేసిన కృషి స్థానికంగా విశేష చర్చనీయం శమైంది. ముఖ్యంగా 7వ డివిజన్‌లో పార్టీ విజయానికి ఆయన వ్యూహాత్మక పాత్ర కీలకమైన దని నాయకులు భావిస్తున్నారు. ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ దగ్గరపడుతుండటంతో పోచయ్య పేరు బలంగా వినిపిస్తోంది. ట్రాకూర్ వైపే మళ్లింది. ఎమ్మెల్యే రాజ్ ట్రాకూర్ ఆశిస్తులు ఎవరితివ్వబోతున్నారన్నది అనంతకి రంగా మారింది. స్థానిక రాజకీయ సమీకం ణాలు, వర్గాల సమతుల్యత, పార్టీ భవిష్యత్ వ్యూహాలు అన్ని ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉండని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇక్కడ ఐదుగురికి కో-ఆప్షన్ పదవి ఇచ్చేందుకు అవకాశం ఉండగా ఈ సంఖ్య పదికి చేరే అవకాశాలు కూడా లేకపోలేవు. పలువురు మాజీ కార్పొరేటర్ లతో పాటు మరికొంతమంది కో ఆప్షన్ పదవి ఆశిస్తున్నట్లేకీ, బిత్తుల పోచయ్య పేరు ముందంజలో ఉండన్న చర్చ నగర రాజకీయాల్లో వేడెక్కిస్తోంది. తుది నిర్ణయం ఎలా ఉండబోతుందన్నదే ఇప్పుడు రామగుండం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్యే ఇంటి పై దాడికి నిరసన చేసిన బీజేపీ నాయకులు

నారాయణపేట ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి) కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నేతలతీరును నిరసిస్తూ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నీ హౌస్ అరెస్ట్ చేయడం చేత జిల్లా బీజేపీ అధ్యక్షుడు కె సత్య యాదవ్ ఆధ్వర్యంలో పేట అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పేట మున్సిపాల్టీ చైర్మన్ కొండ శ్వేత సత్య యాదవ్ వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి మరియు కౌన్సిలర్స్ పాల్గొని కాగ్రెస్ నాయకుల తీరును వ్యతిరేకించి నిరసన తెలిపారు ఇట్టి కార్యక్రమంలోజిల్లా నాయకులు సాయిబన్న వెంకట్రాములు,బాలరెడ్డి,నారాయణరెడ్డి,శ్రీనివాస్, దళితమూర్చ అధ్యక్షుడు కృష్ణ ,మిర్చి వెంకటయ్య, బీజేవై ఎం అధ్యక్షులు, మణి శర్మ మిగతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Truhome FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్జ్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
వెబ్‌సైట్ : http://www.truhomefinance.in

లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్

ఈ క్రింద పేర్కొన్న ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు(చట్టం)లోని సెక్షన్13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది **21-02-2026**న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీన పరచుకున్నారు.

ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీవారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.

చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

రుణగ్రహీతల పేరు మరియు చిరునామా

1. శ్రీమతి సాజిదా బేగం, W/o శ్రీ యండి. మునీరుద్దిన్
2. శ్రీ మహమ్మద్ గౌస్ వుద్దీన్, C/o శ్రీ యండి. మునీరుద్దిన్
3. శ్రీ యండి అలీముద్దీన్, S/o శ్రీ యండి మునీరుద్దిన్

ఇం.నెం.1-10-71/14/25, వెంకటరావునగర్ కాలనీ, చిల్డ్రన్‌పార్కు, మెదక్, తెలంగాణ, ఇండియా 502110

డిమాండ్ నోటీసు ప్రకారం బాకీ

డిమాండ్ నోటీసు తేదీ - 12-11-2025
డిమాండ్ నోటీసు మొత్తం రూ. 1008381/- (పది లక్షల ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) 30-11-2025 నాటికి లోన్ ఖాతా నంబర్ SELHKUKA0000187

తనఖా ఆస్తి వివరాలు

ప్లాట్ నెం.3, విస్తీర్ణం 2400 చ.అ.లు లేదా 266 చ.గ.లు కలదు. ఇది సర్వే నెం. 1120 (పి) &1122లో కలదు. ఇది వెంకట్రావునగర్ కాలనీ, మెదక్ టౌన్, మునిసిపాలిటీ మరియు మండలం మెదక్ జిల్లాలో కలదు. మరియు సరిహద్దులు: ఉత్తరం: 33-0" వెడల్పు రోడ్, దక్షిణం: అహ్మదున్నిసా బేగం యొక్క ఖాళీ భూమి
తూర్పు: ఓపెన్ ప్లాట్ నెం.4, పశ్చిమం: ఓపెన్ ప్లాట్ నెం.2

స్థలం: మెదక్
తేది: 21-02-2026

సం/-అధీకృత అధికారి-ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి

చీపురుపల్లి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : చీపురుపల్లి మండలం రావివలస పంచాయతీలో పైలపేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడానికి రానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగ్‌కు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. అనంతరం కలెక్టర్ పైలపేట గ్రామంలోని పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్, చీపురుపల్లి ఆర్డీవో ప్రమీల గాంధీ, డీఎస్పీ ఎన్ రాఘవులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

భీమిలి జోనల్ కమిషనర్ గా విజయ్ కుమార్

భీమునిపట్నం ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ : జోన్ 1 కమిషనర్ గా మేకల విజయ్ కుమార్ సోమ వారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన కమి షనర్ కు సహచర సిబ్బంది ఘనంగా స్వాగ తం పలికారు. విజయ నగరం జిల్లా ఎస్ కోట, విశాఖ జిల్లా పాడేరు మండలాలలో ఎంపీడీవో గా విధులు నిర్వర్తించారు. పాడేరు నుండి ఎన్నికలవేళ జిల్లా పరిషత్ కు తాత్కాలిక బదిలీపై ఎఓగా వెళ్లారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ జిల్లా కోఆర్డినేటర్, ఇంచార్జ్ డిప్యూటీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. 2022 సంవత్సరంలో జడ్పీ సీఈఓ గా జిల్లాల పునర్విభజన సమయంలో విధులు నిర్వర్తించారు. అక్కడనుండి పద్మనాభం ఎంపీడీవో గా పనిచేసి ఎన్నికల సమయంలో కాకినాడ జిల్లా శంఖవరం ఎంపీడీవో గా బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం పద్మనాభం ఎంపీడీవో గా పనిచేస్తున్న సమయంలో 2025 సెప్టెంబర్ లో డిడిఓ గా పదోన్నతి పొంది వైఎస్ఆర్ జిల్లా ప్రస్తుత పోలవరం జిల్లా చింతూరు కు బదిలీపై వెళ్లారు. సుమారు అయిదు నెలల అనంతరం విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ వన్ కార్యాలయం కమిషనర్ గా బదిలీపై వచ్చారు. .

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

గతంలోనే అసెంబ్లీలో తీర్మానం: మంత్రి పార్థసారథి

నూజివీడు, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేలా కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలని ఏలూరు జిల్లా రజక మహాసభ విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడులో జరిగిన జిల్లా రజక ఆత్మీయ మహాసభలో పాల్గొన్న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఈ మేరకు విన్నవించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ టీడీపీకి బీసీలతో ఉన్న అనుబంధం ఎవరూ విడదీయలేదని పేర్కొంటూ.. గతంలోనే టీడీపీ హయాంలో.. రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు గుర్తుచేశారు. జగన్ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరగగా కూటమి పాలనలో బీసీలకు జరుగుతున్న మేళ్లను బీసీ వర్గాలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షిస్తోందని, దీని వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయన్నారు. అయితే, విధ్వంసం తప్ప అభివృద్ధి చేయడం చేతకాని జగన్ ఈ ఫలాలు మనకు దక్కనీయకుండా గోబెల్స్ ప్రచారాలు చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వానికి భవిష్యత్‌లో కూడా అండగా ఉండాలని మంత్రి కోరారు.

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

ఆదోని : ఏపీలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆదోని నియోజకవర్గం భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. కోవిడ్ బాధితులకు సహాయం కోసం ఈశ్రమ్ పోర్టల్‌ను అమల్లోకి తీసుకొస్తే, గత వైకాపా ప్రభుత్వంలో చాలా తక్కువ మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 18 లక్షల మంది కార్మికులు పేర్లు నమోదు చేసుకోవడం హర్షించదగిన విషయమన్నారు. గత వైకాపా పాలనలో విశ్వకర్మ యోజన జీవనజ్యోతి అటల్ పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు సైతం కార్మికులకు అందలేదన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద కేంద్రం రూ.5 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.25 లక్షలు వైద్య సేవలు, ఎక్కడైనా రేషన్ తీసుకునే అంశంపై మంత్రి స్పందించాలని కోరారు.

దేశ సంస్కృతి, సంప్రదాయాలు అంతరించే ప్రమాదం

- మఠాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలే గాడిలో పెట్టాలి
- కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి

మంత్రాలయం, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : దేశంలో సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాలు అంతరించే ముప్పు ఉందని.., పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలే గాడిలో పెట్టాలని కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. కర్నూలు జిల్లా మంత్రాల యంలో ఆదివారం గురువైభవోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన యోగీంద్ర కళా మండపంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో చాలామంది కుటుంబ బాంధ వ్యాలకు దూరంగా ఉంటున్నారని గుర్తు చేశారు.

భార్యా భర్తలు, తల్లిదండ్రులు, కొడుకులు, కూతుళ్ల మధ్య అవగాహన లోపం, గౌరవం, భయం, భక్తి లేపోవడంతో మనభారత సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు కుమారస్వామి రాఘవేంద్ర స్వామిని దర్శించి, మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

తోలుబొమ్మలాట కళాకారులను ఆదుకోవాలి : అనిల్ కుమార్

అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : తోలు బొమ్మలాట కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎంబివికెలో ఆంధ్రప్రదేశ్ తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోలుబొమ్మలాట కళాకారులకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని, నెలకు రూ.10 వేలు పింఛను చెల్లించాలని కోరారు. జానపద కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీర్నాల కృష్ణ మాట్లాడుతూ.. తోలుబొమ్మలాట కళాకారుల పిల్లలకు వృత్తిపరమైన శిక్షణ శిబిరాలను నిర్వహించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సబ్సిడీపై అందించాలని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి ఏడుకొండలు వెల్లడిస్తూ.. తోలుబొమ్మలాట కులస్తులను బిసి(ఎ) జాబితాలో చేర్చాలని కోరారు. దేవాదాయ ధర్మాదాయ, వైద్యారోగ్యశాఖలో నిర్వహించే కళారూపాలను ప్రదర్శించేందుకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తోలుబొమ్మలాట కళాకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాల పంపిణీ

గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం పరిధిలో ఒక సెంటు భూమి లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ గణబాబు పట్టాలను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి పురోగతి లేకుండా టిడ్కో ఇళ్లను, ఒక సెంట్ భూమిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని తెలిపారు. త్వరలో టిడ్కో ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులు గృహ ప్రవేశాలు జరుపుకుంటారని చెప్పారు. ఒక సెంటు భూమికి పట్టాలు పొందిన లబ్ధిదారులు గణబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఎపిడిఒ చిరంజీవి, కూటమి నాయకులు నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, కంపర ఆనంద్, బంగారు తులసిరామ్, శరగడం అరుణ్, నాగులపల్లి లతకుమార్, కనకకుమార్, పట్నాల అరుణ్ కుమార్, దాడి సురేష్, పిడుగు మంగలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆత్మ రక్షణ కు మార్షల్ ఆర్ట్స్ ఒక ఆయుధం

డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్

భీమునిపట్నం ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ : తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో జె.యన్.టు.యు.జి.వి. యూనివర్సిటీ పరిదిలో ఉన్న ఆరు జిల్లాల ఇంటర్, ఇంజినీరింగ్ కళాశాల ల బాలుర బాలికల కరాటే,బాలికల టైక్వాండో సెలక్షన్ ట్రైల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలు గా అవంతి కళాశాల డైరెక్టర్ డా.ఎ.చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ లు హాజరయ్యారు.అనంతరం కరాటే,టైక్వాండో సెలక్షన్ ట్రైల్స్ ను ప్రారంభించారు.ఈ ట్రైల్స్ లో తొమ్మిది కళాశాల ల నుంచి కరాటీ తరుపున 27 మంది, టైక్వాండో తరుపున 11 మంది పాల్గొన్నారు. ఆసక్తికరంగా సాగిన పోటీలను వీక్షకులు ఆశక్తి తో తిలకించారు.ఈ ట్రైల్స్ కి కరాటీ విభాగం నుంచి వి.యన్.డి ప్రవీణ్, మూర్తి, అప్పారావు,రెమో యాదవ్ లు, తైక్వాండో విభాగం నుంచి వేణు గోపాల్ రావు, సురేష్,న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. అవంతి కశాశాల డైరెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఈరోజుల్లో మహిళలు పై అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయి.వీటిని ప్రతి ఘటించడం లో కరాటే, టైక్వాండో లాంటి విద్యలు ఎంతో ప్రాముఖ్యత సంతరించు కుంటాయి అని అన్నారు.మహిళలకు ఇలాంటి పోరాట పటిమ గల విద్య సమాజం లో ఒక ఆయుధం గా ఉపయోగ పడతాయని ఉద్ఘాటించారు. ప్రిన్సిపాల్ మురళి కృష్ణ మాట్లాడుతూ చదువులు తో పాటు విద్యార్థులకు ఆత్మ రక్షణకు దోహదపడే ఇటువంటివి ఈవెంట్స్ అవంతి కళాశాల తరుపున నిర్వహించి విద్యార్థులు లో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీయాలనే ఆలోచన అని అన్నారు.కరాటే,టైక్వాండో లను ఎక్కడ పడితే అక్కడ ప్రదర్శించి జీవితాలను నాశనం చేసుకునే విధంగా కాకుండా,ఒక ఆత్మ రక్షణ విద్య లా చూడాలని సూచించారు.ఈ ట్రైల్స్ లో ఎన్నికైన వారిలో టైక్వాండో నుంచి బాలికలు మార్చి 16 నుంచి 20 వరుకూ ఒరిస్సా రాష్ట్రంలో ఫకీర్ మోహన్ యూనివర్సిటీ లో జరుగు అఖిల భారత అంతర విశ్వ విద్యాలయం లో అలాగే మార్చి 17 నుంచి 21 వరుకూ జరగబోయే కరాటీ పోటీ లలో నుంచి బాలురు బాలికలు మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో గల భోపాల్ లో ఉన్న సాగి యూనివర్సిటీ లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎడ్మిన్ డైరెక్టర్ విశ్వ ప్రసాద్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నాగ పూర్ణశ్రీ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాము, పర్యవేక్షకులు మహేష్,సీనియర్ పిజికల్ డైరెక్టర్ కోలా చంద్ర శేఖర్,పిడి లు మద్దిల శంకర్,పైలా గాయిత్రి,జి.ప్రకాశమ్మ తథితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు 1 అర్జీ

భీమునిపట్నం: ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంకు1 అర్జీ వచ్చిందని జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి 01తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందిని తెలిపారు.

చంద్రబాబు, జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : బాధ్యత గురించి చంద్రబాబు, రాజకీయ ఐక్యత గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. అస్తవ్యస్త సదస్సుతో 70 దేశాల ముందు దేశ ప్రతిష్టను దిగజార్చితే సిగ్గుపడాలని ఎందుకు అనిపించలేదని ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. దేశ రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి, ట్రంప్ ఎదుట సాగిలపడ్డప్పుడే దేశ పరువు పోయిందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం సున్నా సుంకాలకు ఒప్పుకున్నప్పుడే దేశ ప్రతిష్ట దిగజారిందని తెలిపారు. అగ్రరాజ్యంతో జరిగింది బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమని చెప్పే ప్రయత్నమే యువజన కాంగ్రెస్ చేసిందన్నారు. చంద్రబాబు, జగన్‌కు ఇది అర్థం కాకపోవడం వారి అవివేకమన్నారు.

ఈ-గవర్నెన్స్‌పై ఏపీ సహకారం తీసుకుంటాం

- అధ్యయనానికి రాష్ట్రానికి బృందాన్ని పంపిస్తాం
- బాపట్ల కలెక్టర్‌తో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్

బాపట్ల, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : ఈ-గవర్నెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకుంటున్న తీరు అద్భుతమని, ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ సహకారం తీసుకోవడంతో పాటు అధ్యయనం కోసం త్వరలోనే ఓ అధికారిక బృందాన్ని పంపిస్తామని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ తెలిపారు. టూరిజం పాలసీ కసరత్తులో భాగంగా గోవా పర్యటనలో ఉన్న బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సారథ్యంలోని బృందం గోవా ముఖ్యమంత్రిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తమ పర్యటనకు సహకరించినందుకు ఏపీ ప్రభుత్వం తరపున కలెక్టర్ గోవా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకంపై ఏపీ ప్రభుత్వం రూపొందించిన కాఫీటేబుల్ బుక్‌ను అందజేశారు. ఆతిథ్య రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని గోవా సీఎం అభినందించారు. టూరిజం పాలసీలకు సంబంధించి పలు కీలక సూచనలను అందించారు. తీర ప్రాంతంలో సీఆర్‌జడ్ నిబంధనల అమలు విషయంలో పక్కాగా వ్యవహరించాలని, లేకుంటే భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందని సీఎం కలెక్టర్‌కు సూచించారు. గోవా ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను జ్ఞాపికగా కలెక్టర్ అందించారు.

ధ్యాన బుద్ధుడిని సందర్శించిన ఒడిశా యువత

అమరావతి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్) : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో కేంద్ర యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ కేంద్రం గుంటూరు ఆధ్వర్యంలో శనివారం నుంచి నిర్వహిస్తున్న అంతరాష్ట్రీయ యువ మార్పిడి సమ్మేళన కార్యక్రమానికి ఒడిశాలోని సంబల్పూర్, బార్గర్, కలహంది, బోలాన్గిర్, బాలాసోర్ జిల్లాల నుంచి 37 మంది యువతి, యువకులు హాజరయ్యారు. వీరంతా ఆదివారం అమరావతిలో ధ్యాన బుద్ధుడిని, అమరలింగేశ్వర స్వామి ఆల యం, అమరావతి మ్యూజియం, ఉండవల్లి గుహలను సందర్శిం చారు. గుంటూరు మై భారత్ కేంద్ర జిల్లా ఉప సంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ అంతర్రాష్ట్ర యువతమధ్య జాతీయ ఐక్యత సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. చారిత్రక, పర్యాటక పరంగా ప్రసిద్ధిగాంచిన అమరావతిని సందర్శించేందుకు ఒడిశా యువతకు అవకాశం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక జన చైతన్య సమితి కార్యాలయాన్ని ఒడిశా యువత సందర్శించి సంస్థ కార్యకలా పాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ తుళ్ళూరి సాంబశివరావు నేతృత్వంలో పొందుగల మురళి కృష్ణ కోలాట బృందం కోలాటాన్ని ప్రదర్శించారు. జనచైతన్య సమితి వ్యవస్థాపకులు దాసరి విజరు బన్నీబాబు, వేలితోటి అనిల్ కుమార్,జయరావు పాల్గొన్నారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (నేటి మనదేశమ్),మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు.విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు మరియు సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు (ఎంఈఓ లు), రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవో లు) తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు.గతంలో చోటుచేసుకున్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు.విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగు దొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆలోచనా దినోత్సవం ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడి జయంతి

మందమర్రి ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మందమర్రిలోని సింగరేణి హైస్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బేడెన్ పౌవెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని ఘనంగా తేది: 22.02.2026 న నిర్వహించారు. మందమర్రి ఏరియా ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్ మరియు డివైపీఎం మహమ్మద్ ఆసిఫ్ లార్డ్ బేడెన్ పౌవెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత సమ్మేళన ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి, స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి 22న లార్డ్ బేడెన్ పౌవెల్ జయంతిని ప్రపంచ ఆలోచనా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాహసమే ఊపిరిగా, సేవే పరమావధిగా మనందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దాం.అనే సందేశాన్ని ఆయన ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. పిల్లలలో అపారమైన శక్తి ఉందని గ్రహించిన బేడెన్ పౌవెల్, చిన్నతనం నుండే వారిలో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందించడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని విశ్వసించారని, అందుకే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమాన్ని స్థాపించారని ఆయన అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాతత్పరత వంటి లక్షణాలను అలవర్చుకోవడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం, స్కౌట్ మాస్టర్ శక్తికుమార్, గైడ్ మాస్టర్ కల్పలత, పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో భాగంగా గోవర్ధన దారి అలంకరణలో నరసింహుడు

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. ఆరవ రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు యాదగిరిశుడు...అలంకార సేవపై ఆలయ తీరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసాడు లక్ష్మీ నరసింహుడు... లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు... ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని అలంకార సేవలో సర్వాంగ సుందరంగా అలంకరించారు...వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు...రాత్రి సింహ వాహన సేవపై భక్తులకు దర్శనమివ్వనున్నాడు లక్ష్మీ నరసింహుడు...స్వామి వారి అలంకార సేవలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,ఆలయ అధికారులు,భక్తులు పాల్గొని తరించారు...

నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభం: డిపో మేనేజర్

హుస్నాబాద్ ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి భద్రాచలం, బాసర, ఆదిలాబాద్ కు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను డిపో మేనేజర్ వెంకన్నతో కలిసి హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, పాలకవర్గ సభ్యులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో టికెట్ తీసుకొని కొద్ది దూరం ప్రయాణించారు. హుస్నాబాద్ నుండి ఆధ్యాత్మిక, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో మూడు నూతన బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వెంకన్న తెలిపారు. పొద్దున, మధ్యాహ్నం, సాయంత్రం మూడు షిఫ్టుల్లో అదిలాబాద్ కు ఎక్స్ప్రెస్ బస్సులు నడుపనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులు బస్సు సర్వీస్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జీవో 190 అమలు చేయాలి.

అదిలాబాద్ ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి.సోమవారం రోజు ఉదయం బస్సు ప్రమాదంలో జిల్లాలోని శ్యాంపూర్ గ్రామం దగ్గర బ్రిడ్జి పై నుంచి బస్సు బోల్తా పడి ప్రమాదానికి గురైన 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తోంది.జీవో 190 తక్షణమే అమలు చేసి, బాధితులకు ఉపశమనం కలిగించాలని సంఘం కోరుతోంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్,ఆదిలాబాద్ అర్బన్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

లాయర్ సూర్యం కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

మణుగూరు ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్):చిన్ననాటి స్నేహం, పాఠశాల బెంచీలపై పంచుకున్న నవ్వులు, కలిసికట్టుగా నడిచిన కలలు, ఒక్క క్షణంలో జ్ఞాపకాలుగా మారిపోయాయి. గత కొద్ది రోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందిన లాయర్ సూర్యం అకాల మరణం స్నేహితుల గుండెల్లో చెరగని బాధను మిగిల్చింది.ఇలాంటి విషాద సమయంలో కుటుంబం ఒంటరిగా మిగలకూడదనే భావంతో చిన్ననాటి స్నేహితులు, ఒక్కటయ్యారు. తమ బాధను అణచుకుని, సూర్యం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఇది కేవలం సహాయం మాత్రమే కాదు... స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.దశదినకర్మ రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్నేహితులు సూర్యం జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. స్నేహితుడి కుటుంబం ఎప్పుడూ ఒంటరిగా ఉండదు... మేమంతా ఉన్నాం అని కన్నీటి కళ్లతో బరోసా ఇచ్చారు.స్నేహం అంటే మాటల్లో కాదు... ఇలాంటి కష్టకాలంలో అండగా నిలబడటంలోనే అసలు అర్థం ఉందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.
ఈ కార్యక్రమంలో పులిపాటి పాపారావు, కంద్రపు వెంకటరెడ్డి, భూక్యా హథీరామ్, తలారి శ్రీబాబు, రాము పుట్ట, పిట్టల రవి, గంగపూరి రామారావు, షేక్ అహ్మద్, నర్రా రంజిత్ కుమార్, వంచర్ల రాఘవేంద్ర, నక్కా రామచందర్, జర్పుల భాస్కర్, చాపల శ్రీను, తోడేటి వీరభద్రం, రాయల శ్రీను, మోదేపల్లి శివకృష్ణ, పాషా, ప్రకాష్, మందడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్య క్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాంఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

కోదాడ ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్):.ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం లో శాంతి సామరస్యాలు, స్నేహ భావాలు పెంపొందుతాయని కోదాడ ఎమ్మెల్యేఉత్తమ్ పద్మావతి అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబుల తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమ వారం కోదాడ పట్టణ పరిధి లోని శ్రీరంగా పురం లో అభయ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవం లో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.దేవాలయాల అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాల లకు నిధులు మంజూరు చేసి పునర్ వైభవం తెస్తామన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.ఆధ్యాత్మిక కార్య క్రమాలకు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లీశ్వరి వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు ఉన్నారు.

ఘనంగా కవితా పితామహుడు అన్నమాచార్యుల వర్ధంతి

వేములవాడ, ఫిబ్రవరి 23: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ, న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి సందర్భంగా అన్నమయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాళ్లపాక అన్నమాచార్యులు 15వ శతాబ్దపు ప్రసిద్ధ వాగ్గేయకారుడు అని, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడు, పద కవితా పితామహుడు అని తెలిపారు.అన్నమయ్య వేంకటేశ్వరునిపై సుమారు 32వేల సంకీర్తనలు రచించి, భజన సంప్రదాయానికి ఆధ్యుడిగా నిలిచారని, వీటిలో శృంగార, ఆధ్యాత్మిక కీర్తనలు ఉన్నాయని పేర్కొన్నారు.అన్నమయ్య భక్తి సంగీతంతో పాటు సామాజిక చైతన్యాన్ని తన కీర్తనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమన్నకు కౌన్సిలర్ గుడిసె సంతోషి దంపతుల మొక్కు చెల్లింపు

వేములవాడ, ఫిబ్రవరి 23: నేటి మన దేశమ్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేములవాడ మూడో వార్డు కౌన్సిలర్ గుడిసె సంతోషి -- కరుణాకర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.మూడో వార్డు కౌన్సిలర్గా విజయం సాధిస్తే స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకుంటామని గతంలో మొక్కు పెట్టుకున్న వారు, ఆ మొక్కును ఈ సందర్భంగా తీర్చుకున్నారు. క్రిస్టియన్ మతానికి చెందిన వారు అయినప్పటికీ, భక్తిశ్రద్ధలతో కోడెమొక్కులు చెల్లించారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

వేములవాడ, ఫిబ్రవరి 23: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడ నియోజక వర్గంలోని రుద్రంగి మండల కేంద్రంలో మరణించిన మర్రిపెల్లి బ్రహ్మం కుటుంబాన్ని, వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ లో మరణించిన చిశీదం చిన్న లచ్చయ్య కుటుంబాన్ని, వేములవాడ పట్టణంలో మరణించిన బూరుగు రజిత కుటుంబాన్నిటిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిపరామర్శించి, సానుభూతి తెలిపారు. వారి వెంట గంగం మహేష్ రెడ్డి, దుబ్బ రవి, ఉప్పులూటీ గణేష్, అల్లూరి గంగారెడ్డి, కోడిగంటి శ్యామ్, బోయినీ నాగరాజు, జగన్, అనిల్, అంజయ్య గౌడ్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పులి రవి, శీలం విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుష్మ

హుస్నాబాద్ ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :మందుల షాపు నిర్వాహకులు డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నిబంధన మేరకు మందుల అమ్మకాలు జరపాలని సిద్దిపేట డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుష్మ తెలిపారు. సోమవారం రోజున డ్రగ్స్ విక్రయాలపై వస్తున్న ఆరోపణ నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలోని పలు మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మెడికల్ షాప్ నిర్వహణ,మెడిసిన్ విక్రయాల బిల్ బుక్స్, హెచ్ వన్ డ్రగ్ రిజిస్టర్ లను పరిశీలించారు. డ్రగ్ కంట్రోల్ విభాగంలోని మందులను ఇష్టానుసారంగా అమ్మ రాదని, క్వాలిఫైడ్ డాక్టర్స్ ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే అమ్మకాలు జరపాలని, మందులు కొనుగోలు చేసిన వారి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టీఎంసీ అగ్రనేత ముకుల్‌రాయ్ కన్నుమూత

కోల్‌కతా: కేంద్ర రైల్వే శాఖ మాజీ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడు ముకుల్ రాయ్ కన్నుమూశారు. కోల్‌కతా ఆసుపత్రులో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. ముకుల్ రాయ్ వయస్సు 71 సంవత్సరాలు. అనారోగ్య కారణాలతో గత రెండేళ్లుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలో ఉన్న తన తండ్రి గుండెపోటుతో కన్నుమూసినట్టు ముకుల్ రాయ్ కుమారుడు సుభాన్ను రాయ్ తెలిపారు.

సంతాపాల వెల్లువ : టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత నమ్మకస్థుడుగా, టీఎంసీలో రెండో శక్తివంతమైన నేతగా ముకుల్ రాయ్ పేరు పొందారు. బెంగాల్‌లో టీఎంసీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. బెంగాల్ రాజకీయ చాణక్యుడిగా ఆయనను పిలిచేవారు. ముకుల్‌రాయ్ మృతివార్త తెలియగానే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలు పార్టీల నేతలు తీవ్ర సంతాపం తెలియజేశారు. ముకుల్‌రాయ్ రాజకీయంగా తన చిరకాల సన్నిహితుడని, రాజకీయ పోరాటాలను ఎదుర్కొన్న ధీశాలి అని మమతాబెనర్జీ అభివర్ణించారు. టీఎంసీ ఆవిర్భావం నుంచి తన జీవితాన్ని పార్టీకే అంకితం చేశారని, కేంద్ర మంత్రిగానూ సేవలందించారని గుర్తు చేసుకున్నారు. బెంగాల్ రాజకీయాల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ముకుల్ రాయ్ మృతితో బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక శకం ముగిసిందని టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ముకుల్ రాయ్ మృతి తనను విషాదంలో ముంచిందని బీజేపీ నేత సువేందు అధికారి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ముకుల్‌రాయ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.

మోదీ సంతాపం : కేంద్ర మాజీ మంత్రి ముకుల్ రాయ్ మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. రాజకీయ అనుభవం, సమాజసేవ పరంగా ఆయన గుర్తుండిపోతారని అన్నారు. ముకుల్ రాయ్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కోరుకున్నారు.

ముకుల్‌రాయ్ జర్నీ.. : ముకుల్ రాయ్ యువజన కాంగ్రెస్ నేతగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 2011 అసెంబ్లీ ఎన్నికల్లో మూడు దశాబ్దాల లెఫ్ట్ ఫ్రెంట్ పాలనకు చరమగీతం పాడి, టీఎంసీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక వహించారు. 2009-2014 మధ్య కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ ఆరేళ్ల పాటు టీఎంసీ సస్పెండ్ చేయడంతో 2017 అక్టోబర్‌లో ఆయన తన రాజ్యసభ సభ్యత్వానికి, టీఎంసీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. అదే ఏడాది బీజేపీలో చేరి జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 2021లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టిక్కెట్‌పై గెలిచారు. అయితే ఆ తర్వాత టీఎంసీ గూటికి తిరిగొచ్చారు.

క్యూబాకు ఇంధన నౌకను పంపిన రష్యా

హవానా : అమెరికా విధించిన క్రూరమైన ఆంక్షల కారణంగా ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు రష్యా ఒక చమురు ట్యాంకర్‌ను పంపింది. సముద్ర నిఘా సంస్థ కెప్లర్ ప్రకారం, 'సీ హార్స్' నౌక 200,000 బ్యారెళ్ల ఇంధనంతో బయలుదేరింది. ఈ నౌక మార్చి ప్రారంభంలో క్యూబాకు చేరుకుంటుంది. క్యూబా ప్రజలకు సంఘీభావం తెలిపిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా ఆంక్షలను అంగీకరించడానికి రష్యా సిద్ధంగా లేదని ప్రకటించారు. క్యూబా వైపు వెళ్తున్న తొమ్మిది ఇంధన నౌకలను అమెరికా స్వాధీనం చేసుకుంది. అయితే, రష్యా చమురు ట్యాంకర్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా అని ప్రపంచం నిశితంగా పరిశీలిస్తోంది. పది సంవత్సరాలలో క్యూబాకు ఇంధనం చేరని మొదటి నెల జనవరి. డిసెంబర్‌లో అందుకున్న చమురు కొన్ని వారాల్లో అయిపోతుందని అంతర్జాతీయ వాణిజ్య పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వంట, రవాణా మరియు విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఇంధనం లేకుండా క్యూబా సంక్షోభంలో ఉంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, క్యూబాలో రాత్రిపూట కాంతి పరిమాణం 50 శాతం వరకు తగ్గిందని అంతర్జాతీయ వార్తా సంస్థలు నివేదిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రష్యా క్యూబాకు చమురు సరఫరా చేయడానికి ప్రయత్నిస్తోంది. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య కిడ్నాప్ తర్వాత ట్రంప్ పరిపాలన క్యూబాకు చమురు రవాణాను నిలిపివేయాలని ఆదేశించింది. క్యూబాకు ఇంధనం సరఫరా చేసే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని బెదిరించిన తర్వాత మెక్సికో చమురు సరఫరాలను నిలిపివేసింది. వెనిజులా నుండి ఇంధనం లేకపోవడం, చమురు దిగుమతులు తగ్గడం ఆ దేశాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.

ఫిబ్రవరి 24 నుండి టారిఫ్‌ల నిలిపివేత



వాషింగ్టన్ : అంతర్జాతయ అత్యవసర ఆర్థిక అధికారాల (ఐఇఇపిఎ) చట్టం కింద విధించిన టారిఫ్‌ల వసూళ్లను మంగళవారం ఉదయం 12.01 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం 5.01గంటలకు) నిలిపివేస్తామని అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ సెక్యూరిటీ (సిబిపి) తెలిపింది. అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. తీర్పు వెల్లడించిన మూడు రోజుల తర్వాత సిబిపి చర్యలకు సిద్ధమైంది. ట్రంప్ గతంలో ఐఇఇపిఎ సంబంధిత ఆదేశాలతో కూడిన అన్ని టారిఫ్ కోడ్‌లను మంగళవారం నాటికి డీ యాక్టివేట్ చేస్తామని ఏజెన్సీ తన కార్గోసిస్టమ్స్ మెసేజింగ్ సర్వీస్ (సిఎస్ఎంఎస్)లోని నౌకలకు ఆదివారం పంపిన సందేశంలో పేర్కొంది. అయితే తీర్పు వెలువడిన మూడు రోజుల వరకు పోర్టుల్లో సుంకా లను వసూలు చేయడం ఎందుకు కొనసాగిస్తు న్నారు అనే అంశంపై...

సిబిపి వివరణ ఇవ్వలేదు. సెక్షన్ 232 జాతీయ భద్రతా చట్టం, సెక్షన్ 301 అనైతిక వాణిజ్య విధానాలు చట్టం కింద ఉన్న వాటితో సహా, ట్రంప్ విధించిన ఏ ఇతర సుంకాల వసూళ్లను తీర్పు ప్రభావితం చేయదని సందేశంలో పేర్కొంది.

మలేషియాలో భారీ భూకంపం

- 7.1 తీవ్రతగా నమోదు

కౌలాలంపూర్ : మలేషియాలో భారీ భూకంపం సంభవించింది. బోర్నియో ద్వీపంలోని సబా రాష్ట్ర తీరంలో 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని అమెరికా భూకంప శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం కోటా కినాబాలు తీరప్రాంతానికి ఈశాన్యంగా సుమారు 100 కిలోమీటర్ల దూరంలో, 619.8 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం తెల్లవారు జామున 12.57 గంటలకు సంభవించింది. ప్రస్తుతం ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం గురించి ఎటువంటి నివేదికలు లేవని అధికారులు తెలిపారు. సునామీ హెచ్చరిక జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మలేషియా వాతావరణ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. సబా పశ్చిమ తీరంలో మరియు సారవాక్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భూకంపం సంభవించినట్లు సమాచారం. సోమవారం తెల్లవారుజామున సింగపూర్‌లో కూడా భూకంపం సంభవించిందని కొంతమంది నివాసితులు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అధికారులు పరిస్థితిపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.

ట్రంప్ ఇంటి పరిసరాల్లోకి తుపాకీతో ఎంట్రీ! యువకుడి కాల్చివేత



ఫ్లోరిడాలోని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నివాసం మార్-ఏ-లాగో ఎస్టేట్ పరిసరాల్లోకి చొరబడిన యువకుడు ఆదివారం సెక్యూరిటీ సిబ్బంది కాల్పుల్లో మరణించాడు. ఘటన జరిగిన సమయంలో ట్రంప్ అక్కడ లేరని సంబంధిత వర్గాలు తెలిపాయి. యువకుడి కాల్చివేతను యూఎస్ సీక్రెట్ సర్వీస్ విభాగం ప్రతినిధి ఆంథొనీ ఎక్స్ వేదికగా ధ్రువీకరించారు. నిందితుడు తుపాకీతో ట్రంప్ ఇంటి పరిసరాల్లోకి అక్రమంగా ప్రవేశించాడని అన్నారు. తుపాకీతో పాటు అతడి వద్ద ఇంధనం ఉన్న డబ్బా కూడా ఉందని తెలిపారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బందికి ఎలాంటి అపాయం కలుగలేదని కూడా చెప్పారు యువకుడి ఉద్దేశం ఏమిటో, అతడు ట్రంప్ నివాస పరిసరాల్లోకి ఎందుకు చొరబడ్డాడో తెలుసుకునేందుకు ఎఫ్‌బీఐ దర్యాప్తు ప్రారంభించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారాంతాల్లో మార్-ఏ-లాగో ఎస్టేట్‌లో బస చేసే విషయం తెలిసిందే. ట్రంప్‌పై గతంలో కూడా అనేక హత్యా యత్నాలు జరిగాయి. అధ్యక్షుడి హత్యాయత్నానికి ప్లాన్ చేసిన రయాన్ రూత్ అనే వ్యక్తికి ఈ నెల మొదట్లో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2024 సెప్టెంబర్‌లో ఫ్లోరిడాలోని గోల్ఫ్ కోర్స్‌లో ట్రంప్‌ను హత్య చేసేందుకు అతడు కుట్ర పన్నినట్టు అధికారులు అప్పట్లో కేసు నమోదు చేశారు. అంతకు రెండు నెలల ముందు మ్యాథ్యూ క్రుక్స్ అనే యువకుడు ఎన్నికల ర్యాలీలో ట్రంప్‌పై కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.

తూటా ట్రంప్ చెవికి మాత్రమే తగు లుతూ వెళ్లడంతో ఆయనకు ప్రాణాపాయం తప్పింది. పోలీసుల కాల్పుల్లో క్రుక్స్ మరణించాడు. ఇక ర్యాలీకి హాజరైన ఓ వ్యక్తి ఈ ఘటనలో కన్నుమూశారు.

ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో పాక్ దాడులు

- పలువురు మృతి

ఇస్లామాబాద్ : ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉగ్రవాద స్థావరాలను లక్ష్యం చేసుకొని శనివారం అర్ధరాత్రి పాకిస్థాన్ వైమానిక దాడులు చేపట్టింది. అయితే నివాస ప్రాంతాలపైనా పాక్ దాడులకు పాల్పడిందని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ సంబంధికులు తెలిపారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందార న్నారు. ఇటీవల పాక్‌లో ఆత్మాహుతి దాడులు జరిగిన సంగతి తెలిసిందే. అందుకు ప్రతిగా పాక్ ఈ దాడులు చేపట్టినట్లు తెలుస్తోంది. నంగర్హార్, పాక్టికా ప్రావిన్స్‌లలో శనివారం అర్ధరాత్రి దాటాక ఈ దాడులు జరిగాయి. తమ పౌరుల నివాసాలపై పాకిస్థాన్ బాంబులతో దాడి చేసిందని, ఈ ఘటనలో డజన్ల కొద్దీ చనిపోయారని అఫ్గాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ చెప్పారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనను పాకిస్తాన్ ధ్రువీకరించింది. నిఘా సమాచారం ఆధారంగా ఏడు ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేపట్టినట్లు పాక్ సమాచారశాఖ మంత్రి తరూర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పాకిస్థానీ తాలిబాన్, దాని అనుబంధ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఐసిస్ అనుబంధ గ్రూప్‌పై సైతం దాడి చేసినట్లు తరూర్ పేర్కొన్నారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో మసీద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని తామే చేసినట్లు ఐసిస్ ప్రకటించుకుంది. నాటి ఘటనలో 31 మంది పాక్ పౌరులు మతి చెందగా, 161 మంది గాయపడ్డారు.

ట్రంప్ అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యతనివ్వాలి

బ్రెజిల్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్ని దేశాలకు సమాన ప్రాధాన్యతనివ్వాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ద సిల్వా పేర్కొన్నారు. టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా ట్రంప్ ప్రపంచ దేశాలపై 15శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ప్రకటించిన అనంతరం లూలా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎఐ సదస్సులో పాల్గనేందుకు లూలా బుధవారం భారత్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఆదివారం ఆయన న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. "మేము కొత్త ప్రచ్ఛన్నయుద్ధాన్ని కోరుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి నేను చెప్పాలనుకుంటున్నాను. మరే ఇతర దేశంలోనూ జోక్యం చేసుకోవాలని కోరుకోవడం లేదు. అన్ని దేశాలను సమానంగా చూడాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. మరో దేశానికి చెందిన సుప్రీంకోర్టు నిర్ణయంపై తాను స్పందించనని, అయితే అమెరికాతో బ్రెజిల్ సంబంధాలు త్వరలో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశిస్తున్నానని అన్నారు. ట్రంప్‌తో సమావేశం కోసం బ్రెజిల్ అధ్యక్షుడు వచ్చేనెల అమెరికా వెళ్లే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ చర్చల తర్వాత బ్రెజిల్-అమెరికా సంబం ధాలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. బ్రెజిల్ శాంతియుతంగా జీవించడం,ఉద్యోగాలను సృష్టించడం మరియు తమ ప్రజల జీవితాలను మెరుగుపరచాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రపంచం సంక్షోభాలను కోరుకోవడం లేదని, శాంతి కోరుకుంటుదని అన్నారు.

స్నేహితుడికి సాయం చేయబోయి.. రూ.7కోట్ల సైబర్ నేరంలో చిక్కుకొని..

స్నేహితుడికి సాయం చేయబోయి.. 19 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి రూ.7 కోట్ల సైబర్ నేరం (ఎఎవతీ ఎతీఅఎవ)లో చిక్కుకున్న ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరులోని ఓ ప్రముఖ కళాశాలలో ఇంజినీరింగ్ చేస్తున్న 19 ఏళ్ల విద్యార్థికి నవంబరులో అతడి స్నేహితుడు ఆయుష్ ఫోన్ చేశాడు. బ్యాంకు ఖాతాలో తగినంత బ్యాలెన్స్ లేకపోవడం వల్ల తన ఖాతా బ్లాక్ అయ్యిందని.. కొద్ది రోజుల పాటు వినియోగించుకోవడానికి బ్యాంకు ఖాతాను ఇవ్వాలని విద్యార్థిని కోరాడు.

ఏడాదిగా అతడితో పరిచయం ఉండడంతో.. తన కర్ణాటక గ్రామీణ బ్యాంక్ పాస్‌బుక్, ఏటీఎం కార్డ్, నెట్ బ్యాంకింగ్ వివరాలు, ఖాతాకు లింక్ చేసి ఉన్న ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్ వివరాలను విద్యార్థి తన స్నేహితుడు ఆయుష్‌కు పంపించాడు. ఫిబ్రవరి 20న కర్ణాటక గ్రామీణ బ్యాంక్ అధికారులు సదరు విద్యార్థిని సంప్రదించి అతడి ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. షెల్ కంపెనీ పేరుతో కేవలం రెండు రోజుల్లోనే సైబర్ నేరగాళ్లు విద్యార్థి ఖాతా నుంచి రూ.7 కోట్లను వివిధ ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు పేర్కొన్నారు. రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు ఈ వ్యవహారానికి సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విద్యార్థి స్నేహితుడు ఆయుష్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.ఖాతా వివరాలను అతడు విదేశాల్లోని సైబర్ నేరగాళ్లకు విక్రయించినట్లు తెలిసింది. దీంతో వెంటనే సదరు ఖాతాను బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

వారు స్టాలిన్ నేతృత్వాన్ని కోరుతున్నారు 'ఇండియా' నాయకత్వంపై ఉదయనిధి

చెన్నై : విపక్ష 'ఇండియా' కూటమిలో నాయకత్వ మార్పుపై గతకొంత కాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నాయకత్వ రేసులో డీఎంకే సైతం చేరింది. తాజాగా తమిళనాడులో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న ఆ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన మనసు లోని మాటను బయట పెట్టారు. రాజకీయాలు, పరిపాలన వంటి విషయాల్లో తన తండ్రి, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ఇతర నేతలు ఆదర్శంగా తీసుకుంటు న్నారన్నారు. ఇండియా కూటమికి నాయకత్వం వహించాలని పలు రాష్ట్రాల ప్రతిపక్ష నేతలు ఆయనను కోరుతున్నారని పేర్కొన్నారు. భాజపాకు వ్యతిరేకంగా ఇండియా కూటమి చేస్తున్న పోరాటానికి స్టాలిన్ నాయకత్వం వహించాలని తాము కూడా కోరుకుంటు న్నామన్నారు. త్వరలో జరగనున్న తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-డీఎంకే మధ్య సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఉదయనిధి కూటమి నాయకత్వ మార్పు అంశాన్ని లేవనెత్తడం గమనార్హం.

ఈయూ సైనిక దళాలపై ఉగ్ర ముద్ర

టెహ్రాన్: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ దేశ సైనిక విభాగమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన యూరోపియన్ యూనియన్ (ఈయూ)కు అదే రీతిలో బదులిచ్చింది. ఈయూ సభ్య దేశాలకు చెందిన నౌకాదళం, వాయుసేనలను ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా ఈయూ వ్యవహరిస్తోందని మండిపడింది. ఈయూ సభ్య దేశాలు తమ సైనిక దళమైన ఐఆర్‌జీసీని ఉగ్రవాద జాబితాలో చేర్చడాన్ని చట్టవిరుద్ధమైనదిగా, ద్వంద్వ ప్రమాణాలతో కూడినదిగా ఇరాన్ అభివర్ణించింది.

డిప్లమా కోర్సులతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు.

మణుగూరు ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్):- మణుగూరులోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఎలక్ట్రికల్, మెకానికల్, మైనింగ్ బ్రాంచ్‌లతో పాటు కొత్తగా డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సు ప్రారంభించడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యోగితా రాణా, టిజి ఎస్ బి టెట్ కమిషనర్ దేవసేన, కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ బి. నాగముని నాయక్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.వి.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో పాలిసెట్ --2026 పై అవగాహన కల్పించబడింది. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కొత్త డిప్లొమా కోర్సులు డిప్లొమా పూర్తిచేసిన తర్వాత లభించే ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమక్షంలో అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ హెడ్‌లు గాకె. ప్రతాప్, బి. కృష్ణ, కె. ప్రసాద్ వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, ఇన్‌చార్జ్ హెడ్‌లు సిబ్బంది సభ్యులను ఓఎస్ డి అభినందించారు.

కెమిస్ట్ పోస్ట్ కు బిఫార్మసి కూడా అర్హతగా పరిగణించాలి

మణుగూరు ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్):సింగరేణి సంస్థ ఇటీవలే కాలం లో విడుదల చేసిన అంతర్గత కెమిస్ట్ పోస్ట్ కు బీఫార్మసి పూర్తి చేసిన కార్మికులకు కూడా అవకాశం కలిపించాలని సింగరేణి ఫార్మసి గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బీఫార్మసి డిగ్రీ కూడా కెమిస్ట్రీ తో కూడిన సైన్స్ ప్రొఫెసినల్ డిగ్రీ అని పేర్కొన్నారు.బిఫార్మసి పూర్తి చేసినవారికి కెమిస్ట్రీ సబ్జెక్ట్ లో అన్ని విధాలా అవగాహన ఉంటుంది అని ఆయన అన్నారు. క్వాలిటీ కంట్రోల్, లేబరటరీ ప్రాక్టీస్ ల వంటి వాటిలలో వారు ట్రైనింగ్ పూర్తి చేసి ఉంటారన్నారు. కావున యాజమాన్యం కెమిస్ట్ పోస్టుకు కు వారకి అవకాశం కల్పించ వలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు

మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారం తో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

- మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు

కోదాడ, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మంత్రి ఉత్తమ్ , ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం లో మునిసిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, స్థానిక వార్డు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పట్టణ అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. పట్టణ అభివృద్ధికి కి సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి పేరు తేవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు లు మాట్లాడుతూ మునిసిపల్ పాలక వర్గం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవర పల్లి మల్లేశ్వరి, కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి యూనిట్ అధ్యక్షుడు వెనేపల్లి శ్రీని వాస్, రఘు, తదితరులు ఉన్నారు.

జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించారు

కామారెడ్డిఫిబ్రవరి 23.(నేటి మనదేశమ్ ప్రతినిధి)జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, సి సి ఐ ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగి ంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.రైతులు తమ పత్తిని ఈ నెల ఫిబ్రవరి 27 లోపు సమీప కొనుగోలు కేంద్రా లలో విక్రయిం చవలసి ందిగా కోరడమె ్నది.ఈ గడువు తర్వాత పత్తి కొనుగో ళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువులోపు విక్రయించగలరని కలెక్టర్ తెలిపారు.

గాంధారి టౌన్‌లో శ్రీ మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి

పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డిఫిబ్రవరి 23.(నేటి మనదేశమ్ ప్రతినిధి)గాంధారి టౌన్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నిండిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించి, ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన సాంప్రదాయ బుర్రకథ కార్యక్రమాన్ని వీక్షించి కళాకారులను అభినందించారు. భక్తుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవం భక్తి భావనతో నిండి, గాంధారి పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య పరిరక్షణే లయన్స్ క్లబ్ లక్ష్యం

కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి

కోరుట్ల,ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి): ప్రజా ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు.లయన్స్ క్లబ్ అధ్యర్యంలో కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 27 గురికి మోతె బిందు (కాట్రాక్) సమస్య తో బాధపడుతున్నవారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో తరలించారు. ప్రతీ ఒక్కరికి సుమారు రూ.20 వేల విలువ చేసే ఐవోఎల్ ఇంట్రా ఓ క్లియర్ లెన్స్ సర్జరీలకు కోరుట్ల లయన్స్ క్లబ్ తరపున ఉచితంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శస్త్ర చికిత్స చేసిన అనంతరం వీరిని జనవరి 8 న ఉదయం తిరిగి వెంకటాపూర్ గ్రామానికి భద్రతగా చేర్చుతామన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్, (ఎస్వీడీజీ) లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్ , అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, నరేందర్, పడాల నారాయణ గౌడ్, కొత్త విద్యా సాగర్, బెజ్జంకి శ్రీనివాస్ రావు, గోనె అనిల్, గ్రామ సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, అవసరమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిరంతరంగా కృషి చేస్తోందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కొమ్ముల జీవన్ రెడ్డి స్పష్టం చేశారు

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విదంగా చర్యలు.

కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): ప్రజావాణి కార్యక్రమములో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరం లో అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి, అదనపు కలెక్టర్లు, దీపక్ తివారి, ఎం. డెవిడ్, ఆసిఫాబాద్ ఆర్.డి.ఒ లోకేశ్వర రావుతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు తప్పని సరిగా ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం అర్జిదారులన నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన బోయని నాగేష్ తన తండ్రి గారి మరణ ధృవీకరణ జారికి దరఖాస్తు సమర్పించారు. . జైనూర్ మండలం పార గ్రామానికి చెందిన సిడ్మారావు తన వ్యవసాయ చేనులో బారి మంజూరి గురించి దరఖాస్తు .రెబ్బెన మండల కేంద్రానికి చెందిన ఎల్కరి పద్మ, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం రాళ్ళపేట గ్రామానికి చెందిన రెడ్డి ఉమారాణి ఇందిరమ్మ ఇల్లు మంజూరి గురించి ధరఖాస్తూ.. కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన దుర్గం శరత్ చంద్ర తమ గ్రామములో బుద్దుని మందిరం నిర్మాణానికి అక్రమంగా చందాలు వసూలు చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని దరఖాస్తు.. ఆసిఫాబాద్ పట్టనం జన్కాపూర్ గ్రామానికి చెందిన అనసూర్య తనకు నర్సింగ్ కాలేజ్ లో అవుట్ సోర్సింగ్ క్రింద ఉపాది కల్పించాలని దరఖాస్తు. చింతల మానేపల్

కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా విప్ప ఉమారాణి శ్రీనివాస్ బాధ్యత స్వీకారం

కామారెడ్డిఫిబ్రవరి 23.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి మునిసిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, అడిషనల్ కలెక్టర్ మధు మోహన్, కమీషనర్, కౌన్సిలర్లు, నాయకులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి 83 దరఖాస్తులు

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డిఫిబ్రవరి 23.(నేటి మనదేశమ్ ప్రతినిధి)ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో 83 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కొరకు , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పేమెంట్ రాలేదని, పంచాయితీ, డి ఆర్ డి ఓ, డి డబ్ల్యూ ఓ తదితర వాటి దరఖాస్తులను స్వీకరించి అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి, పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, సీఈఓ చందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే పోటీలలో సత్తా చాటిన లత నవోదయ సైనిక్ స్కూల్.

మందమర్రి ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మందమర్రి పట్టణం లోని కృష్ణ గార్డెన్ లో మాస్యు మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో మందమర్రి పట్టణంలో ని లత నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పలు బహుమతులు సాధించారు అన్ని పాఠశాల ప్రిన్సిపల్ లత నాగరాజు సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ లత నాగరాజు.మాట్లాడుతూ మా పాఠశాలలో చదువు తో పాటు విద్యార్థులకు క్రీడలను కూడా సమానంగా ప్రోత్సహిస్తున్నామని . కరాటే లాంటి క్రీడలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు శారరిక మానసికంగా దృఢంగా ఉంటారని అలాగే ప్రతి విద్యార్థికి చక్కటి క్రమశిక్షణ ఏర్పడుతుందని వారు తెలియజేశారు. బహుమతులు సాధించిన విద్యార్థులను సోమవారం రోజు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు

ఉపకార వేతనాల మంజూరుకు నిధుల విడుదల

అర్హులైన బిసీ, ఈబిసీ విద్యార్థుల ధృవీకరణ పత్రాలు తక్షణం సమర్పించాలి...

మేడ్చెల్ -మల్కాజిగిరి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఉపకార వేతనాల (ఎంఎటీఎఫ్) మంజూరుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ప్రకటించింది. 2025--26 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థుల ఫారాలకు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేసి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీమతి టి. ఝాన్సీ రాణి విజ్ఞప్తి చేశారు.పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద నమోదు చేసుకున్న విద్యార్థులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ నంబర్‌తో సీడింగ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. సంబంధిత బ్యాంకు శాఖల ద్వారా లేదా ఎన్‌పీసీఐ (ఎఇఇ. అజూఎఇ. శీతీస్త్ర. ఐఅ??) పోర్టల్ ద్వారా ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని జాయింట్ డైరెక్టర్, తెలంగాణ, హైదరాబాద్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్ మొత్తాన్ని డీబీటీ విధానంలో జమ చేయడానికి బ్యాంకు ఖాతా ఆధార్ సీడింగ్, డీబీటీ యాక్టివేషన్ పూర్తి కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్, ఇంజనీరింగ్ తదితర కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ విషయమై అవగాహన కల్పించి, బ్యాంకు ఖాతాలకు ఆధార్ నంబర్‌ను సీడింగ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

ఢిల్లీ ధర్నాలో ఓసి జేఏసీ జిల్లా కన్వీనర్ రాజన్న

జగిత్యాల,ఫిబ్రవరి 23 (నేటి మన దేశమ్ ప్రతినిధి):దేశంలో అగ్రవర్ణాలు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక అన్యాయాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న డిమాండ్ చేశారు.ఓసీ సంక్షేమ సంఘాల ఐక్యవేదిక,న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద సోమవారం మహా ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో రాజన్న, సిహెచ్ వెంకట ప్రభాకర్ రావులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లకు పైగా గడిచినా ఓసి వర్గాలు అనేక రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమ పథకాల విషయంలో సరైన అవకాశాలు లేక ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఓసి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. ఈ రిజర్వేషన్లు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, వాస్తవంగా ఓసి యువతకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.న్యాయమైన రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వ సూత్రాలను అమలు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాజన్న ప్రభాకర్ రావులు ఆరోపించారు.ఓసి వర్గాల సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, రాబోయే కాలంలో ఈ అంశాన్ని ప్రజా ఉద్యమంగా తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, యువత, ఉద్యోగార్థులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో జాతీయ ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, చైర్మన్ నల్ల సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, బద్దురి వెంకటేశ్వర్ రెడ్డి,జగిత్యాల జిల్లా ఓసి ప్రతినిధులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, బద్దం నారాయణ రెడ్డి, కటకం చంద్రమౌళి, తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఓసి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 36

జగిత్యాల, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి)::ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల,మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరి అభివృద్ధికి కమిషనర్‌తో మర్రి రాజశేఖర్ రెడ్డి కీలక భేటీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాలు సమర్పించారు.నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణం ప్రారంభించి, కొనసాగుతున్న పనులకు వేగం పెంచాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదనపు ఏఓసీ రోడ్లు, సీఆర్ఎంపీ కింద రోడ్ల నిర్మాణం, మచ్చబొల్లారం డివిజన్‌లోని ఏడు కాలనీలకు ట్రంక్ మెయిన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్యలు కోరారు. చెరువుల ఆధునికీకరణ, పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఆర్కేపురం ఫ్లైఓవర్ నిర్మాణాన్ని రీ--అలైన్ చేసి పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, డిఫెన్స్ భూమిలో నివసిస్తున్న 16 పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్ణంగా ఉన్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పూర్తి చేయడం, మచ్చబొల్లారం హిందూ స్మశానవాటిక పరిరక్షణతో పాటు అక్కడ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తరలించడం అవసరమని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం స్మశానవాటికలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని కోరారు.పారిశుద్ధ్య కార్మికులను జనాభా ప్రాతిపదికన నియమించడం, సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు, పార్కుల అభివృద్ధికి మంజూరు కల్పించడం, జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ మార్పుల నేపథ్యంలో సర్కిల్ కార్యాలయాల్లో డివిజన్ సరిహద్దుల సవరణ చేపట్టాలని సూచించారు.మల్కాజ్‌గిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జగదీష్ గౌడ్ తదితరులు, బీఆర్ఎస్ నాయకులు మరియు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ డీఏ వాయిదాల బకాయిలను వెంటనే చెల్లించాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఫిబ్రవరి నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని(ఓపిఎస్) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన ప్రసాద్ మరియు జకిలేటి శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, ఉమేశ్, మురళి, మునీందర్, రాజు, శ్రవణ్, నవీన్, రేఖ, హేమలత, శ్రీలత, వాసవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ని కలిసిన నూతన కౌన్సిలర్లు

జగిత్యాల, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల నియోజకవర్గ జగిత్యాల, రాయికల్ పట్టణ కౌన్సిలర్లు సోమవారం నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి తో కలిసి హైదరాబాద్ లో వారి నివాసంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు,కొక్కు అనిత, సిరిపురం శ్రీలత - శ్రీనివాస్, గట్టి పెల్లి జ్ఞానేశ్వర్, కునారపు మానస - భూమేశ్, తోపారపు ప్రశాంతి - సురేశ్, పుర్రె శ్రీధర్, వేముల మౌనిక - రాము తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల,ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి)::బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు.....

ఇంద్ర మహిళా భవన్ గ్రంథాలయానికి పుస్తకాల అందజేతపై చర్చ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 23 (నేటి మనదేశమ్): మల్కాజిగిరి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజిగిరిలోని ఇంద్ర మహిళా భవన్ గ్రంథాలయానికి పుస్తకాలు అందజేయడం, అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మీడియా కన్వీనర్ నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శీను, సీనియర్ నాయకుడు పిట్టల శీనన్న, డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, ప్రవీణ్, యూసుఫ్, సత్యమూర్తి, మైనారిటీ నాయకులు గౌస్ బాయ్, హమీద్ భాయ్, ఫరీద్ భాయ్, మొబషీర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవల సమాచారం తెలుసుకొండీ ఇలా!

జగిత్యాల, ఫిబ్రవరి 23(నేటి మన దేశమ్ ప్రతినిధి):న్యాయ వ్యవస్థ లో న్యాయసేవలకు సంబందించిన సమాచారం కక్షిదారులతో పాటు సాధారణ పౌరులకు అందుబాటులో ఉండేలా కేంద్రప్రభుత్వం ఈ - కోర్టు యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆ యాప్ వివరాలను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను సైతం ఈ యాప్ ద్వారా పొందే వీలుంది. కేసుకు సంబందించిన సి. ఎన్.ఆర్,ఎఫ్. ఐ. ఆర్ సంఖ్య ల ఆధారంగా కేసుల వివరాలు తెలుసుకోవచ్చు.కేసుకు సంబందించిన సాఫ్ట్ కాపీని సైతం డౌన్లోడ్ చేసుకోవచ్చు. న్యాయమూర్తులు విచారించే కేసుల వివరాలకు సంబందించిన 30రోజుల సమాచారం ఇందులో అందుబాటులో ఉంటుందని, దీంతోపాటు ఈ -పే అప్షన్ ద్వారా చాలాన్లు సైతం చెల్లించే వీలుందని సమాచారం కోసం హరి అశోక్ కుమార్ వివరించారు.

ప్రజా సమస్యల పరిష్కరణతో ప్రజలకు మేలు: జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ ప్రతినిధి : సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 205 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

అర్జీలను తక్షణం పరిష్కరించాలి -కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ ఫిబ్రవరి 23 (నేటి మన దేశంమ్ ప్రతినిధి.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,సామాజిక భద్రతా పెన్షన్లు,ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్,ఆర్డీవో స్రవంతి,జడ్పీ సీఈఓ,డీఆర్డీఓ రవీందర్,మైనారిటీ సంక్షేమ అధికారి కలీం,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత,ఈడీ--ఎస్సీ కార్పొరేషన్ మనోహర్,డైరెక్టర్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుమ్మెర బ్రహ్మోత్సవాలలో జరిగిన కులం ఘటనపై నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

కంప్యూటర్ యుగంలో క్రూరమృగాలుగా ప్రవర్తించడం దారుణం

రెండు నెలల చిన్నారి మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది

హుస్నాబాద్ ఫిబ్రవరి 23 నేటి మనదేశమ్ :చిన్నారి కుటుంబనికి సామజిక భద్రత కల్పించి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లిం చాలని ప్రభుత్వాన్ని కోరినన్యాయవాది కిరణ్ కుమార్కంప్యూటర్ యుగంలో కుల పిచ్చి తో క్రూర మృగాలు గా ప్రవర్తించడం దారుణం అని న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ లో మాట్లాడుతు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేర లో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాన్ని కించపరిచి వారిపై విచక్షణంగా దాడి చేసి రెండు నెలల పసికందు మృతికి కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని న్యాయ కిరణ్ కుమార్ ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గొల్లెన రాజు శివరాత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com